


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 17 ఏప్రిల్ 2025 పేజీలు 10


## దొండతోటలో రోడ్డెక్కిన మురుగు

▶▶ పట్టించుకోని అధికారులు ▶▶ ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, చిన్నారులు ▶▶ కమిషనర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్న స్థానికులు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః వ్యాధులతో ప్రజలు మంచాన పడుతుంటే... మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. జవహర్‌నగ ర్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 3వ డివిజన్ దొండతోటలోని అమ్మవారి ఆలయం వద్ద యూజీడీ మ్యాన్‌హోళ్లు లీకవడంతో భరించలేని దుర్వాసన వెలువడుతోందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మురుగు రోడేక్కి ప్రవహిస్తుండడంతో పాదచారులు, వృద్ధులు, చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ మురుగు రోడ్లపై నిలిచిపోయి నెలలు గడుస్తున్న పట్టించుకునేనాథుడే కరువయ్యారని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల మధ్య మురుగు నిలిచిపోవడంతో మురుగునీటి దర్వాసన, పరిసరాల అశుభ్రతతో దోమలు విజృంభించి రోగాల బారిన పడేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కమిషనర్ వెంటనే స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### పక్కనోళ్ల నీటినీ మీరే వాడేస్తే..

# వాళ్ల పరిస్థితి ఏంటి...!

▶▶ మోటార్లను వాడుతున్న వారిపై ఎండీ అశోక్ రెడ్డి ఆగ్రహం.. ▶▶ రెండో రోజు కొనసాగిన మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్. ▶▶ ఎస్సార్ నగర్ లోని మధురా నగర్లో పర్యటించిన ఎండీ అశోక్ రెడ్డి ▶▶ పలు హాస్టల్ లు, నివాసాల నుంచి మోటార్లు సీజ్ చేసిన అధికారులు ▶▶ వ్యవసాయానికి వాడే మోటర్లతో నీటిని తోడుతున్న వైనం.. ▶▶ మళ్ళీ తప్పు చేస్తే నల్లా కనెక్షన్ తొలగించాలని అధికారులకు ఆదేశించిన ఎండీ ▶▶ ఈ రోజు 32 ఇల్లీగల్ మోటార్లు స్వాధీనం.. 38 మందికి పెనాల్టీ విధింపు ▶▶ ఈ డ్రైవ్‌తో ప్రెజర్ పెరగడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నలో లైన్ వినియోగదారులు.



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్లతో తోడుతున్న వారిపై జలమండలి చేపట్టిన డ్రైవ్ పై ఎండీ అశోక్ రెడ్డి దృష్టి సారించారు. మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ ప్రారంభించిన రెండో రోజూ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ 6, ఎస్ ఆర్ నగర్ లోని మధురానగర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు.

బుధవారం ఎస్ ఆర్ నగర్, మధురానగర్ లో ముఖ్యంగా హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతంలో లో-ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. మిగతా 2లో

## ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలని ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు క్యాంప్ కార్యాలయానికి నియోజ కవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసు కున్నారు ... ముఖ్యంగా నియోజ కవర్గంలో మంచి నీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని... గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో... ఇప్పుడు అలాగే ఉందని ఆ విధంగా వ్యక్తం చేశారు.. అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తు న్నారని ... తాము ఎలా బతకాలని విలపించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధిం చడం ఎంతవరకు సబబుఅని ప్రశ్నించారు.. వారికి మంచినీరు ఇవ్వక.. వారు వేసుకున్న బోర్లను తీసు కెళ్లిపోయి.. మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ము కుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని.. తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని.. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## నాసిరకంగా చేపట్టిన సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల చెల్లింపు బిల్లును నిలిపివేయాలి

▶▶ నాసిరకంగా అర్థాంతంగా చేపట్టిన నిర్మాణ పనులపై విజిలెన్స్ అధికారులు లోతుగా ధర్యాప్తు చేట్టాలి ▶▶ సివరేజీ పైప్‌లైన్ నిర్మాణం పేరుతో బోర్డు నిధులను కొల్లగొట్టేయత్నంను అడ్డుకోవాలి

సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః జల మండలి ఉన్నతా ధికారులు అభి వృద్ధి పనుల పేరిట జారీచేసే టెండర్ల పనులు ఏంతమేరకు నాణ్య మైనవో, ఎంత మేరకు నాసిరకమైనవో వాస్తవాలను పూర్తి స్థాయిలో పరిశీ లించ కుండానే, తూతూ మంత్రంగా చేపట్టిన నిర్మాణ పనులకుసైతం బోర్డు ఉన్నతాధికారులు గుడ్డిగా బిల్లులను మంజూరు చేసేందుకు సిద్ధం కావడంపట్ల గ్రేటర్ ప్రజలు,బోర్డు కిందిస్థాయి సిబ్బందిసైతం తీవ్రంగా విమర్శిస్తున్నారు. మిగతా 2లో

# నాసిరకంగా చేపట్టిన సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల చెల్లింపు బిల్లును నిలిపివేయాలి

**మొదటిపేజీ తరువాయి...** సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను నాటకీయ ఫక్కీలో ఓ సెక్షన్ మేనేజర్‌యే కీలక పాత్ర వహించి, తన దగ్గర బంధువులతోనే సుమారు మూడున్నర కోట్లపైగా విలువగల పైప్‌లైన్ నిర్మాణ పనులను అప్పగించి, అట్టి పైప్‌లైన్ పనులను నాసిరకంగా చేపట్టి,బోర్డుకు సంబంధించి నిధులను కొల్లగోట్టేందుకు సంబంధిత డివిజన్ డి.జి.ఎం.,జి.ఎం.లను మచ్చిక చేసుకుని ఓ సిండికేట్‌గా ఏర్పడి,బోర్డుకు నకిలీ బిల్లులు చెల్లించి, ఏమాత్రం నాణ్యమైన సివరేజీ పైప్‌లైన్ చేపట్టకపోయిన,పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు చేపట్టినట్లు బోర్డుకు బిల్లులు సమర్పించి,అక్కడినుంచి బిల్లు చెల్లింపుకు క్లియరెన్స్ తీసుకుని,ఆర్థిక శాఖద్వారా టెండర్ డబ్బులను డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తుండగా, ఆకస్మాత్తుగా పాత నగరానికి చెందిన ఓ అడ్వకేట్ వెంటనే స్పందించి,టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ కూపిలారు. అంతేగాక ఈ సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో చాలా మోసం జరిగిందని, 100 శాతం మేరకు నాణ్యమైన నిర్మాణ పనులు చేపట్టవల్సి ఉండగా, కేవలం 30 శాతం మేరకే నిర్మాణ పనులను ,అదికూడ నాసిరకంగా చేపట్టినట్లు, ఈ నిర్మాణ పనులపై పూర్తి స్థాయిలో జలమండలి విజిలెన్స్ అధికారులు, జలమండలి డైరెక్టర్ ఆపరేషన్-1కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అందుకు బోర్డు ఉన్నతాధికారులనుంచి నేటివరకుకూడా ఏలాంటి సమాధానం రాలేదని అడ్వకేట్ రాజేందర్‌కుమార్ గోషామహల్‌లోని జలమండలి కార్యాలయంలో "మేజర్‌న్యూస్"కు తెలిపారు. ప్రకాష్‌నగర్‌నుంచి కూకట్‌పల్లివరకు చేపడుతున్న సివరేజీ నాలా పనులు నాసిరకంగా చేపట్టినందుకు ఈ బస్తీలకు చెందిన ప్రజలుసైతం జలమండలి అధికారులమీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. వర్షాలవల్ల పొంగిపోర్లే సివరేజీ సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టే సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎంతో పకడ్బందిగా చేపట్టవల్సిన నిర్మాణ పనులను ఏమాత్రం బాధ్యతలు లేకుండా నిర్లక్ష్యంగా,అశ్రద్ధగా,తూతూ మంత్రంగా,నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టి,బోర్డు నిధులను కోల్లగొట్టేందుకు యత్నించడం ఏంతవరకు సబబుఅని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సివరేజీ నాలా నిర్మాణ పనులను నిత్యం దగ్గర ఉండి పర్యవేక్షించవల్సిన ఇంజినీరింగ్ అధికారులు, క్వాలిటీ సెల్ అధికారులు ఏమైనట్లు,ఏక్కడ పోయినట్లు అని స్థానికులు బోర్డు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. టెండర్ ప్రకటనలో సివరేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు వాడవల్సిన నాణ్యమైన సామాగ్రికి సంబంధించిన అన్ని వివరాలను టెండర్ ప్రకటనలో పొందుపరిచినప్పటికి,టెండర్‌లో రూపొందించిన నియమ నిబంధనలమేరకు కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపడుతున్నారా,లేక అందుకు భిన్నంగా చేపడుతున్నాడో పూర్తిగా పరిశీలించకపోవడంవల్లనే ఈ నాలా పైప్‌లైన్ పనులు నాసీరకంగా చేపట్టేందుకు తగిన వీలుకలిగిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తూతూమంత్రంగా చేపట్టిన నాలా పైప్‌లైన్ నిర్మాణ పనుల విషయంలో పూర్తిస్థాయిలో పర్యవేక్షించకుండా,అఘమేఘాలమీద నాసిరకంకు సంబంధించిన నిర్మాణ పనులకు వంద శాతం మేరకు బిల్లులు చెల్లించేందుకు బోర్డు ఉన్నతాధికారులు సిద్ధంకావడంపట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. జలమండలి బోర్డు ఉన్నతాధికారుల పనితీరునుచూస్తే "కంచేను చేను మేసినట్లుగా " అనే చందంగా మారింది బోర్డు ఉన్నతాధికారులు పనితీరు. ఈ నాలా నిర్మాణ పనులు పూర్తి అయితే,తమ సమస్యలన్ని గట్టేక్కినట్లే అనుకున్న స్థానికులు,ఒక్కసారిగా ఇక్కడ చేపట్టిన నాసిరకం నాలా పైప్‌లైన్ నిర్మాణ పనులుచూసి,ఒక్కసారిగా తీవ్ర షాక్‌కు గురిఅయి,తమ సమస్యలకు ఇంకా మోక్షం లభించేందుకు ఇంకెన్ని ఏళ్లు పడుతుందనే సందేహం స్థానిక ప్రజల్లో నెలకుంది. నాసిరకం పనులకు బిల్లులు చెల్లించేందుకు బోర్డు అధికారులు తెరలేపడంపట్ల స్థానికులు,ఏకంగా బోర్డు అధికారులమీద మండిపడుతున్నారు. అది అక్షరాల బేగంపేట్ ప్రకాష్‌నగర్ హెచ్.ఎం.డి.ఏ. రైల్వే క్రాసింగ్ టన్నెల్ పోర్షన్ ఫ్యాబ్ ఇండియా నుంచి కూకట్‌పల్లి ప్రాంతంలోగల నాలావరకు చేపట్టే 450 ఎం.ఎం.డయా ఆర్.సి.సి. ఎన్‌పి3 పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో సుమారు రెండున్నర కోట్లకుపైగా మేరకు భారీ స్కామ్ జరిగినట్లు స్థానిక ప్రజలు, జల మండలి కిందిస్థాయి సిబ్బందిల్లో ఈ వార్త తీవ్ర దుమారం రేపిన ప్పటికి,జల మండలి ఉన్నతాధికారులుమాత్రం ఈ కుంభకోణాన్ని పెద్దగా పట్టించుకోకుండా,కేవలం కిందిస్థాయి అధికారిని బదిలీచేసి,చేతులుదులుపుకున్నారేతప్పా, పైప్‌లైన్ నిర్మాణ పనులు ఏంతమేరకు నాణ్యమైనదో పూర్తిస్థాయిలో జలమండలి అధికారులు విజిలెన్స్ అధికారులచేత పూర్తి స్థాయిలో విచారించేందుకు ఏమాత్రం దృష్టిని కేంద్రీకరించకుండా మీనవేషాలు వేస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి. అంతేందుకు గత నెల 26వ తేదిన స్వయంగా రాజేందర్‌కుమార్ అనే ఓ అడ్వకేట్‌యే, ఈ నాలా నిర్మాణ పనుల్లో పెద్ద ఏత్తున కుంభకోణం జరిగిందని, విజిలెన్స్‌ద్వారా విచారణ జరిపితే,వాస్తవాలు బట్టబయలు అవుతాయని,నాసిరకంగా,కేవలం 30శాతంమేరకే చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులను 100 శాతం మేరకు పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టినట్లు నకిలీ బిల్లులను తయారుచేసినట్లు ఆయన ఆరోపించారు. గత ఏడాది డిసెంబర్,3వ తేదిన సంబంధిత కాంట్రాక్టర్‌కి సంబంధించిన టెండర్ బిల్లుకు జలమండలి ఉన్నతాధికారులు తగిన గ్రీన్ సిగ్నల్ ఇచ్చి,ఆర్థిక శాఖద్వారా బిల్లును చెల్లించేందుకు జలమండలి ఇంజినీరింగ్ అధికారులు అంతా సిద్ధం చేశారని, ఈ బిల్లు డబ్బులను చెల్లించకుండా వెంటనే నిలిపివేసి, సంబంధిత ఏజెన్సీని బ్లాక్‌లిస్టులో ఉంచాలని ఆయన జలమండలి ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈ స్కామ్‌కు పాల్పడడంలో కీలక పాత్రను పోషించిన జలమండలి సెక్షన్ మేనేజర్, ఇంజినీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ జలమండలి డైరెక్టర్ ఆపరేషన్-1కు నేరుగా తాను రిమైండర్ నోటీసును జారీ చేసినప్పటికి, నేటికి జలమండలి ఉన్నతాధికారులనుంచి ఏలాంటి సమాధానం లభించలేదని ఆయన గోషామహల్‌లోగల జల మండలి కార్యాలయ ప్రాంగణంలో "మేజర్‌న్యూస్"కు తెలిపారు. తూతూ మంత్రంగా చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులకు, అప్పటి సెక్షన్ మేనేజర్‌యే, ఈ నిర్మాణ పనులకు కర్త,కర్మ,క్రియ పాత్రను పోషించడమేగాక, లోపాయికారిగా సంబంధిత డివిజన్ డి.జి.ఎం.,జి.ఎం.ల హస్తంకూడా ఉన్నట్లు ఆయన విమర్శించారు. ఏట్టి పరిస్థితుల్లోను , ఈ పైప్‌లైన్ నిర్మాణంకు సంబంధించిన బిల్లును చెల్లించకుండ వెంటనే నిలిపివేసి,విజిలెన్స్ అధికారులద్వారా పూర్తిస్థాయిలో విచారణ జరపవల్సిన అవసరం ఎంతో ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఈ పైప్‌లైన్ నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..... జలమండలి డివిజన్-7 ఎస్‌డి-1ఆఫ్ ఓ.అండ్‌ఎం.ప్రకాష్‌నగర్ వాటర్ సెక్షన్ పరిధిలోని హెచ్.ఎం.డి.ఏ. రైల్వే క్రాసింగ్ టన్నెల్ పోర్షన్ ఫ్యాబ్ ఇండియానుంచి కూకట్‌పల్లి నాలావరకు 450 ఎం.ఎం. డయా ఆర్.సి.సి. ఎన్‌పి-3 పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా సివరేజీ ఫ్లో మురికి నీటిని దారిమళ్ళించేందుకుగాను కాఫర్ డ్యామ్‌తోపాటు చెక్ డ్యామ్ పైప్‌లైన్ నిర్మాణ పనులకోసం,450 ఎం.ఎం. డయా ఆర్.సి.సి. ఎన్.పి.3 పైప్‌లైన్ కూకట్‌పల్లి నాలానుంచి ప్రకాష్‌నగర్ ఐ.అండ్ డి.నుంచిబ్రాహ్మణ్‌వాడి లేన్ నెం.9 అండ్ 200 ఎంఎం డయా డి.డబ్ల్యు.సి. లైన్ ఇన్ మాతాజీనగర్‌వరకు కాఫర్ డ్యామ్,చెక్ డ్యామ్ నిర్మాణ పనులకుగాను జల మండలి బోర్డు 1. DOP-1 AS No. 3395/2023-24,dated:05-03-2024 for Rs.19,000,000....

2. DOP-1 AS No.3392/2023-24,dated:-5--3-2024 for Rs.17,000,000. ను సంస్థకు టెండర్‌ను మంజూరు చేసింది. ఈ టెండర్‌ను దక్కించుకోవడంలో సంబంధిత సెక్షన్ మేనేజర్‌యే కీలకపాత్రను పోషించారనే విమర్శలు తీవ్రంగా వినవస్తున్నాయి. అందుకే జలమండలి అధికారులు ప్రకాష్‌నగర్ సెక్షన్ మేనేజర్‌ను జలమండలి బోర్డులోగల ఐ.టి.సెల్ విభాగానికి బదిలీ చేశారు. అయినప్పటికి, అక్కడకూడ ఆ మేనేజర్ సరిగ్గా విధులు నిర్వహించకపోవడంతో, పనీష్‌మెంట్‌కింద ఆయనను జలమండలి బోర్డు అధికారులు ఏకంగా టోలిచౌకి సెక్షన్ మేనేజర్‌గా బదిలీచేసి,చేతులుదులుపుకున్నట్లు జలమండలి కిందిస్థాయి సిబ్బందిలో గుసగుసలు వినవస్తున్నాయి. ఈ నాలా పైప్‌లైన్ నిర్మాణంకు జలమండలి బోర్డు అధికారులు రూ.3.60కోట్లమేరకు సంబంధిత కాంట్రాక్టర్‌కు టెండర్ పనులు అప్పగించగా. వంద శాతం మేరకు చేపట్టవల్సిన నాలా నిర్మాణ పనులను కేవలం 30శాతం మేరకే నిర్మాణ పనులు చేపట్టడంవల్ల స్థానికులుసైతం జలమండలి అధికారులమీద మండిపడుతున్నారు. నాసిరకం పనులు చేపట్టిన కాంట్రాక్టర్ లైసెన్స్‌ను రద్దుచేసి,బ్లాక్ లిస్టులో పెట్టాలని,కాంట్రాక్టర్‌కు వెనుకనుంచి అండదండలు అందించిన సంబంధిత సెక్షన్ మేనేజర్,డిజిఎం,జి.ఎం.లను సస్పెండ్ చేయాలని అడ్వకేట్ బి. రాజేందర్‌కుమార్ జలమండలి బోర్డు డైరెక్టర్ ఆపరేషన్-1ను డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత బోర్డు ఉన్నతాధికారులు ఏవిధంగా స్పందించి, బోర్డుకు సంబంధించిన నిధులు దుర్వినియోగం కాకుండా అడ్డుకుంటారా.... లేదా చేతులేత్తివేసి,గుడ్డిగా వ్యవహారించి, టెండర్ డబ్బులను చెల్లించి,తమ ఘనతను చాటుకుంటారో .... అంతవరకు వేచిచూడవల్సిందే.

# పక్కనోళ్ల నీటినీ మీరే వాడేస్తే.. వాళ్ళ పరిస్థితి ఏంటి..!



**మొదటిపేజీ తరువాయి...** కొందమంది వినియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తూ పట్టబడగా వారి మోటార్లను సీజ్ చేసి పెనాల్టీ విధించారు.

ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి ఓ హాస్టల్ ప్రాంగణంలోకి వెళ్ళగా.. ఆ యజమాని తన నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడడంతో యజమానిపై ఆగ్రహం వెలిబుచ్చారు. పది ఇళ్లకు సరిపడా నీటిని నువ్వు ఒక్కడే వాడితే మిగతా వాళ్ళకి ఏమైపోవాలి ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి, ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతూ పట్టుపడగా కనెక్షన్ తొలగించి, నెలవరకు ట్యాంకర్ కూడా సరఫరా నిలిపివేయమని ఎండీ అధికారులకు సూచించారు.

ఈ డ్రైవ్ ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో వారం పాటు ప్రతిరోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ డ్రైవ్ మరో 60 రోజుల వరకు నగరం అంతా కొనసాగుతుందని మోటార్లు బిగించి పట్టుబడితే మోటార్లు సీజ్ చేస్తారని, రెండోసారి కొనసాగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని ఈ సందర్భంగా ఎండీ హెచ్చరించారు. ఈ మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో జలమండలి ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించింది. హైదరాబాద్ నగరంలో లో ప్రెజర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో నీటి వృధాను అరికట్టాలని చర్యలు చేపట్టడం. నగరమంలో నిన్న ప్రారంభమైన డ్రైవ్ తక్కువ ప్రెజర్ ఉన్న ప్రాంతాలు.. మోటార్ల వాడకం ఎక్కువగా ఉన్న కాలనీలు.. ప్రాంతాలలో జలమండలి ఉన్నత అధికారులనుంచి కిందస్థాయి ఉద్యోగివరకు పర్యటించి 175 ఇల్లీగల్ మోటర్లని గుర్తించి 64 ఇల్లీగల్ మోటార్లు సీజ్ చేసి మరో 84 మందికి నీటి వృధా చేసినందుకు పెనాల్టీ విధించారు.

కాగా ఇప్పటివరకు పైన ఉన్న వినియోదారులు అక్రమంగా మోటార్లు ఉపయోగించి నీటిని తోడడంతో లో లైన్ కుటుంబాలకు లో ప్రెజర్ లో సరఫరా కావడంతో నీరు సరిపోక ఇబ్బంది పడేవారు.. ఇప్పుడు జలమండలి అధికారులు మోటార్లను తొలగించడంతో వారికి సరైన ప్రెసర్ తో నీటి అందడంతో వాళ్లకు ఆనందం వ్యక్తం చేసి జలమండలి అధికారులను అభినందించారు.

మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో రెండో రోజు ఇప్పటివరకు అన్ని డివిజన్ లలో కలిపి మొత్తం 134 ఇల్లీగల్ మోటర్లని గుర్తించి 32 సీజ్ చేయగా మరో 38 మంది వినియోగదారులకు అక్రమంగా మోటార్లు ఉపయోగించినందుకు.. నీటి వృధా చేసినందుకు పెనాల్టీ విధించారు. అత్యధికంగా ఓ అండ్ ఎమ్ డివిజన్ లో 6





ఎస్ఆర్ నగర్ పరిధిలో 20 మోటార్లు సీజ్ చేసి పెనాల్టీ వేశారు.

ఈ కార్యక్రమంలో జలమండలి సివిఓ గ్యానేందర్ రెడ్డి, సిఐ లక్ష్మారెడ్డి, జీఎం హరి శంకర్, డీజీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జలమండలి విజ్ఞప్తి ...

జలమండలి వినియోగదారులు ఎవరైనా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే.. వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తారు. రెండోసారి మోటార్ తో నీటిని తోడితే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తారు. కాబట్టి వినియోగదారులెవరూ నల్లాకు మోటార్లు బిగించవద్దని ఆలా చేయడంతో మిగితా వినియోగదారులకు లో ప్రెషర్ తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడతారు. అలాగే నీటి సరఫరా అవరాలకు సరిపోక ట్యాంకర్ బుక్ చేస్తున్నారని.. దీంతో ట్యాంకర్ డిమాండ్ పెరుగుతుంది కాబట్టి మోటార్లు బిగించవద్దని జలమండలి విజ్ఞప్తి చేస్తోంది.

ఒకవేళ తక్కువ ప్రెజర్ తో నీరు సరఫరా అయినా.. లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా.. తమకు దగ్గర్లోని సంబంధిత మేనేజర్, డీజీఎం, జీఎం అధికారులను సంప్రదించాలి. లేదా జలమండలి కస్టమర్ కేర్ నంబరు 155313 కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని సమస్యల్ని పరిష్కరిస్తారు.

## సమస్త మానవాళికి సకల శ్రేయోదాయకం

### శ్రీ వినాయక స్వామి విశేషమైన సంకష్టహర చతుర్థి హోమం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సంకష్టహర చతుర్థి విశేషంగా బుధవారం విశ్వావసు నామ సంవత్సరంలో మొట్టమొదటి సంకష్టహర చతుర్థి గా శ్రీ వినాయక స్వామి విశేషమైన రోజు. సంకష్టహర చతుర్థి సంధర్భంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ మహాగణపతి ఆలయంలో ఆలయ ఈవో ఎన్ లావణ్య ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకము, అలంకరణ చేసి సామూహిక గణపతి హోమం ఘనంగా నిర్వహించారు.వేద పండితులు అర్చకుల మంత్రోచ్చారణలతో హోమం ఆద్యంతం ఎంతో వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు హోమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, మాజీ ధర్మ కర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్ లిమిటెడ్ హైదరాబాద్‌లో గచ్చిబౌలి సెంటర్‌తో విస్తరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్, ఇందిరా ఐవీఎఫ్ హాస్పిటల్ లిమిటెడ్ ("ఇందిరా ఐవీఎఫ్") నేడు హైదరాబాద్ తన కొత్త ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. ఇది ఆ ప్రాంతంలో అభివృద్ధి చెందిన చికిత్సల ప్రాప్తిని మరింతగా మెరుగుపరచడంలో ఒక కీలక ముందడుగుగా నిలుస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అంసారీ మరియు ఫోగ్సీ తెలంగాణ అధ్యక్షురాలు డాక్టర్ శాంతా కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా, గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్, ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, హైదరాబాద్ మరియు సౌత్ జోనల్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ త్రుప్తి గణపతి గౌరవ అతిథులుగా గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్, ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, గచ్చిబౌలి డాక్టర్ ఉదయ కిరణ్ బండారు కూడా హాజరయ్యారు. ప్రారంభోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అంసారీ మాట్లాడుతూ, "వైద్య పురోగతులు వలన వంధ్యత్వం చికిత్స చేయదగినదిగా మారినప్పటికీ, సామాజిక మచ్చ మరియు అవగాహన లోపం సమయానుకూల జోక్యాన్ని నిరోధిస్తూనే ఉన్నాయి. ప్రణాళిక ఆరోగ్యంపై సంభాషణలను సాధారణీకరించడానికి పని చేయడం చాలా అవసరం, మరియు ఈ సెంటర్ ఆ ప్రయత్నంలో కీలక పాత్ర పోషించగలదు" అని అన్నారు. ఫోగ్సీ తెలంగాణ అధ్యక్షురాలు డాక్టర్ శాంతా కుమారి మాట్లాడుతూ, "ఫెర్టిలిటీ చికిత్సలో ఖర్చు ఒక ప్రధాన సమస్యగా ఉంది. నిపుణత మరియు ఖర్చు-సమర్థవంతమైన పరిష్కారాలను అందించగల ప్రాంతాల్లో విస్తరిస్తున్న సంస్థలను చూడటం ఉత్సాహకరంగా ఉంది, ఇది అనేక జంటలు తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చడంలో సహాయపడుతుంది" అని అన్నారు. ఇందిరా ఐవీఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ నితిజ్ ముర్డియా మాట్లాడుతూ, "భారతదేశ ఆరోగ్య సంరక్షణ దృశ్యం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, రోగి-కేంద్రిత ఫెర్టిలిటీ సంరక్షణకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఇందిరా ఐవీఎఫ్‌లో, క్లినికల్ అద్భుతతను పారదర్శకత, సానుభూతి మరియు నమ్మకంతో సరిపోల్చే వాతావరణాలను సృష్టించడంపై మేము దృష్టి సారిస్తున్నాము. గచ్చిబౌలి సెంటర్ ఈ దృక్పథానికి ప్రతిబింబం, ఇది అందించే సమాజం యొక్క ప్రత్యేక అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది" అని అన్నారు. గైనకాలజిస్ట్, ఐవీఎఫ్ స్పెషలిస్ట్ మరియు ఇందిరా ఐవీఎఫ్ సెంటర్ హెడ్, హైదరాబాద్ డాక్టర్ త్రుప్తి గణపతి మాట్లాడుతూ, "ఫెర్టిలిటీ సంరక్షణ ప్రాప్యతలో ఉన్న అంతరాన్ని పరిష్కరించడం అత్యవసరం, ఎందుకంటే చాలా మంది సరైన నిపుణులను సమయానికి చేరుకోవడంలో ఇంకా ఇబ్బంది పడుతున్నారు. గచ్చిబౌలిలోని మా కొత్త సెంటర్‌తో, ఈ విభాగాన్ని కలుపుతూ, నగరంలోని పెరుగుతున్న వైద్య పర్యావరణ వ్యవస్థలో నేరుగా ఆధునిక ప్రప్రణాళిక సంరక్షణను తీసుకురావడమే మా లక్ష్యం" అని అన్నారు.

## మోడీ ప్రతీకార రాజకీయాలకు నిదర్శనం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈడీ చార్జిషీట్‌లో సోనియా, రాహుల్ గాంధీల పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్య ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన ప్రతీకార, బెదిరింపు రాజకీయాలు తప్ప మరొకటి కాదని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని ఈ.డి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి ఉద్యోగాల కోసం ఇంజనీరింగ్ విద్యపై హైదరాబాద్‌లో అవగాహన నిర్వహించిన బిఎంఎల్ ముంజాల్ విశ్వవిద్యాలయం

హైదరాబాద్,మేజర్ న్యూస్: హీరో గ్రూప్ బిఎంఎల్ ముంజాల్ విశ్వవిద్యాలయం (బిఎంయు) బుధవారం హైదరాబాద్‌లో రెండు కేంద్రీకృత కార్యక్రమాలను నిర్వహించింది. ఉదయం పాఠశాల ప్రిన్సిపాల్‌లతో 'ఇంకా లేని ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడం' అనే అంశంపై ఆకర్షణీయమైన సెషన్ జరిగింది, సాయంత్రం బి.టెక్ తర్వాత అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు మరియు కెరీర్ ఫలితాలను చర్చించడానికి విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో 'మీట్ ది డీన్' ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిఎంయులోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ %ట% టెక్నాలజీ డీన్ డాక్టర్ మానీక్ కుమార్‌తో ఆకర్షణీయమైన ముఖాముఖి జరిగింది. ఆయన "ఇంకా లేని ఉద్యోగాల కోసం విద్యార్థులను సిద్ధం చేయడం" అనే అంశంపై ఎంపిక చేసిన పాఠశాల ప్రిన్సిపాల్‌లతో ప్రత్యేకంగా సంభాషించారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ , రోబోటిక్స్ మరియు గ్రీన్ టెక్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగ మార్కెట్‌ను ఎలా పునర్నిర్మిస్తున్నాయో చర్చలో భాగంగా అన్వేషించారు , విద్యా వ్యవస్థలు తదనుగుణంగా అభివృద్ధి చెందాల్సిన తక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. బిఎంయు లోని దాదాపు 40% మంది విద్యార్థులు దక్షిణ భారతదేశం నుండి వచ్చారు, వీరిలోనూ గణనీయమైన సంఖ్యలో ఇంజనీరింగ్ విద్యార్థులు తెలంగాణ నుండి వచ్చారు, ఈ విశ్వవిద్యాలయం ఈ ప్రాంతం నుండి బలమైన ఆసక్తిని చూస్తోంది, ముఖ్యంగా బిటెక్ (ఇంజనీరింగ్), బిబిఎ ఎల్ఎల్ బి , మరియు బిఎ ఎల్ఎల్ బి (లా) వంటి డిగ్రీ ప్రోగ్రామ్‌లలో ఆసక్తి ఎక్కువగా వుంది. ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్, పరిశ్రమలకు సంబంధించిన అనుభవం మరియు ఆవిష్కరణలపై బిఎంయు యొక్క ప్రాధాన్యత తెలంగాణ యొక్క భవిష్యత్తును చూసే నైపుణ్య పర్యావరణ వ్యవస్థతో బలంగా అనుసంధానించబడి ఉంది, ఇది హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (%చీఱ-ఎంఎవ%) తో భాగస్వామ్యం వంటి కార్యక్రమాలతో బలోపేతం చేయబడింది. బిఎంయు మరియు %చీఱ-ఎంఎవ% ఒక ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌ను కలిగి ఉన్నాయి, ఇక్కడ బిఎంయు ఫ్యాకల్టీ భారతదేశం అంతటా ఎంఎస్ఎంఈ కార్మికుల నైపుణ్యాలను పెంచడానికి దోహదపడుతుంది. అదనంగా, విశ్వవిద్యాలయం విద్యార్థులు మరియు ప్రారంభ దశ వ్యవస్థాపకులలో ఆవిష్కరణ, ఇంక్యుబేటర్ మరియు ప్రోటోటైపింగ్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి టి - హబ్ (తెలంగాణ స్టార్టప్ ఇంక్యుబేటర్) మరియు టి-వర్క్స్ (భారతదేశంలో అతిపెద్ద ప్రోటోటైపింగ్ సెంటర్)తో కలిసి పనిచేస్తుంది. హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను కలిగి ఉంది, ఇది ఒక శక్తివంతమైన టెక్నాలజీ మరియు స్టార్టప్ హబ్‌గా మాత్రమే కాకుండా, ప్రముఖ సంస్థలు మరియు వ్యవస్థాపక వెంచర్‌లకు దోహదపడే బిఎంయు పూర్వ విద్యార్థుల పెరుగుతున్న సమాజానికి నిలయంగా కూడా ఉంది. డాక్టర్ మానీక్ కుమార్ మాట్లాడుతూ , "సాంకేతిక ప్రతిభ మరియు విద్యా నైపుణ్యానికి ఒక శక్తివంతమైన కేంద్రంగా హైదరాబాద్ కొనసాగుతోంది. ఈ కార్యక్రమం తదుపరి తరం చేంజ్ మేకర్ల ను రూపొందిస్తున్న విద్యార్థులు మరియు విద్యావేత్తలతో అర్థవంతంగా కనెక్ట్ అవ్వడానికి మాకు వీలు కల్పించింది" అని అన్నారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి డాక్టర్ కుమార్ ప్రసంగించారు, బిఎంయు యొక్క ప్రవేశ ప్రక్రియ, మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లు , అనుభవపూర్వక అభ్యాసం మరియు పరిశ్రమ సహకారాల ద్వారా కెరీర్ ఫలితాలపై విశ్వవిద్యాలయం యొక్క లక్ష్యం సహా అనేక అంశాలను వెల్లడించారు. విశ్వవిద్యాలయ ప్రతినిధులు మరియు కార్యక్రమానికి హాజరైన వారి మధ్య చర్చలతో ఈ కార్యక్రమం ముగిసింది. భవిష్యత్తులో సిద్ధంగా ఉన్న కెరీర్‌లను నిర్మించడంపై హాజరైన వారికి తగిన పరిష్కారం అందించారు.




## బెంగాల్‌లో హిందూవులపై సాగుతున్న మారుణహోమానికి వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహనం

### -19న చలో దారు సలాం -గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉమా మహేందర్




చార్మినార్, మేజర్ న్యూస్:పశ్చిమ బెంగాల్‌లో హిందువులపై కొనసాగుతున్న మారణహోమానికి వ్యతిరేకంగా బీజేపీ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దిష్టబొమ్మ దహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బుధవారంనాడు హైదరాబాద్ నగరంలోని పురానాపుల్ క్రాస్ రోడ్డులో బీజేపీ పురాణ పూల్ డివిజన్ ఆధ్వర్యంలో టి బల్వీర్ సింగ్ అధ్యక్షతన జరిగిన మమతా బెనర్జీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉమా మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉమా మహేందర్ మాట్లాడుతూ వక్ఫ్ బిల్లు పేరుతో బెంగాల్ రాష్ట్రంలో హింస చెలరేగిందని, అమాయకుల ప్రాణాలు పోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అదే తరహాలో హైదరాబాద్ నగరంలో కూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఈ నెల 19న నిర్వహించే సభను అడ్డుకొని తీరుతామని ఆయన స్పష్టంచేశారు. ఇందుకోసం చలో దారు సలాం అన్న కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా సభ నిర్వహించే అసదుద్దీన్ ఓవైసీ వక్ఫ్ ఆస్తులు ఎవరి కబ్జాలో ఉన్నాయో ముందు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. అలా వెల్లడిస్తే తాము కూడా వాటిని సమర్థిస్తామని పేర్కొన్నారు. అలా కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తుల వివరాలు, కబ్జా చేసిన వ్యక్తుల పేర్లు వెల్లడించే దమ్ము అసదుద్దీన్ ఓవైసీకి ఉందా అని ఆయన సవాల్ విసిరారు. వక్ఫ్ ఆస్తులు ఎవరి ఆధీనంలో కబ్జాలో ఉన్నాయో అందరికీ తెలుసన్నారు. కొందరి చేతుల్లో కబ్జాలో ఉన్నందునే పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులు చెందాలన్న ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ ఈ వక్ఫ్ చట్ట సవరణ చేపట్టారని పేర్కొన్నారు. కబ్జా దారుల కొరల నుంచి వక్ఫ్ భూమి ఎక్కడ చేజారుతుందోనన్న ఆందోళనతోనే వక్ఫ్ బిల్లు వ్యతిరేక ఉద్యమాలు కొనసాగుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు సురేందర్ కె నరేందర్. టి కునాల్ రావు. ప్రకాష్ గౌడ్. ఠాకూర్ రంజిత్ సింగ్. జగదీష్ యాదవ్ శివ యాదవ్ రాజేష్ నటరాజ్ నామ్‌ధారి. రాహుల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌జి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మేడ్చల్ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి

## ▶▶ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## ▶▶ బండి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





జవర్ నగర్, మేజర్ న్యూస్: తిమ్మాయిపల్లిలోని గ్రౌండ్‌లో జవహర్‌నరగ్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్‌ఎస్ యువ నాయకులు బండి నవీన్‌గౌడ్ (బిఎన్‌జి) ఆధ్వర్యంలో నిర్వహించనున్న బిఎన్‌జి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్, జిల్లా సీనియర్ నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్‌లతో కలిసి బీఆర్‌ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్థలాలు, నిధులు కేటాయించి ప్రోత్సహించిందన్నారు. మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ...క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. క్రీడల పరంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు ప్రత్యేకత ఉందని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహకుడు బండి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ...ఈనెల 16 నుంచి 20వ తేది వరకు టోర్నమెంట్ జరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నీ విన్నర్ టీంకు రూ. 50 వేలు, రన్నప్ టీం సభ్యులకు రూ. 25 వేలు నగదు బహుమతిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఇంచార్జి చామకూర మహేందర్‌రెడ్డిల చేతులమీదుగా అందజేయునున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కూటికంటి వెంకటేష్‌గౌడ్, బాలస్వామి, మహ్మద్ సాదిక్, మూల సోమయ్యగౌడ్, పంతంగి సిద్దులుయాదవ్, బీరకాయల రాజు, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి కాలనీలో స్కూల్ ప్రారంభం









హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ ఎల్లారెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన లండన్ కిడ్స్ యూకే కాన్సెప్ట్ ఇంటర్నేషనల్ ప్రే స్కూల్ ను బుధవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కిడ్స్ కు స్కూల్ కు సంబంధించిన కిడ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ బొమ్మల గుడి ప్రాంతంలో వివిధ కాలనీలకు సమీపంగా ఉండే మంచి ఆధునికతతో కిడ్స్ కు వివిధ రకాల వసతులతో, తగిన ప్రణాళికతో స్కూలును ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం భార్గవి, కాలనీవాసులు మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, నజీమ్ ఉద్దీన్, ఎల్లారెడ్డి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై అవగాహన కలిగిస్తూ -రాష్ట్ర పార్టీ తీసుకున్న గావ్ చలో బిబిబస్తి చలో కార్యక్రమం



కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం దేశ రాజకీయాల్లో, అభివృద్ధిలో పరావర్తన కొత్త శకానికి నాంది పలికే పక్రిలో భాగంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు గావ్ చలో బిబిబస్తి చలో కార్యక్రమంలో ఈరోజు లింగంపల్లి డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్లో స్థానికంగా ఉన్నటువంటి ఆలయాల శుభ్రత, బస్తీ దవఖానలో ఉన్నటువంటి అసౌకర్యాలు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు , మరియు స్మశానవాటికలు , సందర్శించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి ,రాష్ట్ర పార్టీ దృష్టికి తీసుకు వెళ్లే కార్యక్రమంలో పాల్గొని బూత్ అధ్యక్షుల ఇంటివద్ద భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించి స్థానిక దళిత నాయకుని ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాలలో “వికసిత్ భారత్” దిశగా దేశ ప్రయాణం అమోఘమని తెలుపుతూ.కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ కేంద్రం తీసుకున్న వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు, వక్స్ బోర్డ్ సవరణ, జీరో టాక్స్ పరిమితిని 12 లక్షల వరకు పన్ను చెల్లింపు దారులకు ఉపశయనం కల్పించడం వంటి దేశ సామాజిక సమీకరణాలను ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గావ్ చలో-బస్తీ చలో కార్యక్రమ ఇన్చార్జులు మణిభూషణ్, శాంతిభూషణ్ ,నర్సింగ్ యాదవ్, నర్సింగ్ రావు, వెంకటస్వామి రెడ్డి, సీనియర్ నాయకులు రామరాజు, కేశవరావు, నరేందర్ రెడ్డి నరసింహ చారి ,కుమార్ యాదవ్, కమలాకర్ రెడ్డి రమేష్, రామ్ రెడ్డి ,ఆంజనేయులు యాదవ్ ,రాయల్, గోవింద్, రాజు ,సందీప్ గౌడ్, సురేష్ ,,ఎస్ కే చాంద్, అనిత, స్రవంతి, జ్యోతి, కవిత మొదలగు వారు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి మనమందరం కృషి చేయాలి

### తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు పిలుపు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతీ అక్కా చెల్లెళ్ళకు తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితా రావు ముదిరాజ్ పిలుపునిచ్చారు. రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సికింద్రాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గం సమావేశంలో సునితా రావు మాట్లాడుతూ మహిళల సభ్యత్వంలో తెలంగాణ రాష్ట్రం ముందువరసలో ఉందంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు అందిస్తున్న సహకారం అలాగే మనమందరం చేస్తున్న కృషి ఫలితంగా ఈ గౌరవం దక్కుతుందని గుర్తు చేస్తు మెంబర్ షిప్ వివరాలపై అక్కడ ఉన్న మహిళా నేతలతో చర్చించారు. అనంతరం మహిళా సంఘాల నేతలు, సభ్యులను ఉద్దేశించి సునితా రావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేనంతగా రాజకీయ పరంగా అలాగే సంక్షేమ పథకాల అమలులో మహిళలకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సిన కనీస కర్తవ్యం మనందరిపై ఉంది ఆ దిశగా అడుగులు వేస్తు ఎక్కువ శాతం మహిళలు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకునే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని పిలుపునిస్తు తమ కష్టానికి ఫలింతంగా పదవులు లభిస్తాయని సూచించారు. అంతకుముందు కార్పొరేటర్ సీఎన్.రెడ్డితో కలిసి సునితా రావు మహిళా నేతలు రహ్మత్‌నగర్ చౌరస్తాలో గల జాతిపిత గాంధీజి , డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా మహిళా విభాగం డీసీసీ అధ్యక్షురాలు పుస్తకాల కవిత , జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షురాలు చక్ర జ్యోతి, పలు డివిజన్లకు చెందిన మహిళా సంఘాల నేతలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరుకున్న జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిజాంపేట్ 13, 14వ డివిజన్లలోనీ జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ అనే నినాదంతో పెద్ద ఎత్తున 13వ రోజు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని తెలిపారు. పాదయాత్ర కార్యక్రమం చేస్తూ ఇంటింటికి కరపత్రాలు అందజేస్తూ ప్రజల మధ్యకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియాల ఇందిరా, జగదీష్ యాదవ్, జగన్ యాదవ్, వెంగయ్య చౌదరి, చిట్ల దివాకర్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, టేకుల ప్రవీణ్, వర్మ రాజు, వీరబాబు, జక్కా మధుసూదన్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరి సత్య (నాని), కృష్ణమరాజు, శ్రీశైలం యాదవ్, పితాని శ్రీనివాసరావు, మల్లికార్జున్, కోటేశ్వరి, సయ్యద్ రఫత్, ఆలేటి శ్రీనివాస్, సాంబశివరావు, ఆంజనేయ వర్మ, సురేందర్ యాదవ్, నారాయణరెడ్డి, సురేష్ యాదవ్, ఈశ్వర్ కిరణ్, అజయ్, మౌలాలి, సునీల్, నానాజీ, దినేష్, దయానంద్, సీమన్, విజయ్, స్వామి దాస్, ఫిలిప్స్, కురుమ శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, పండు, పంగా శ్రీనివాసరావు, సుబ్బి రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీదేవి, గంధం పృథ్వి, గంధం సాయిలీల, వాణిశ్రీ, కరుణాకర్, సుబ్రహ్మణ్యం, ఆదర్శ కాలనీ ఆంజనేయులు, మద్ది నారాయణరెడ్డి, బండ్ల విజయ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, గూడూరు మురళి, మందపు రమేష్, పంగా శ్రీనివాసరావు, వెంకట్, ఫణి, ప్రసాద్, మౌలేశ్వర రావు, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రేమ్ కుమార్, ప్రభాకర్, సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, ఆటో శ్రీను, సురేష్, శివ నాగరాజు యాదవ్, చిరంజీవి, లక్ష్మణ్, సత్యనారాయణ, సత్తిరెడ్డి, మహిపాల్, గోలి శ్రీనివాస్, అరవింద, నాయుడు, కృష్ణ, సత్యనారాయణ, మహమూద్, నవీన్, లోకనాథ్, డింపుల్, మేకల క్రాంతి, నర్సింగ్ రావు, బాలాజీ, రమ, శ్రీదేవి, యశోద, గిరిజా కుమారి, కరుణ, సునీత, స్వప్న, లక్ష్మి, త్రివేణి, మాధవి, జ్ఞానేశ్వరి, సరిత రెడ్డి, నగీన, రాధా, ఉష, మార్తమ్మ, ధనలక్ష్మి, ఎన్ సత్యవతి, ఎం సత్యవతి, నవ్య, పార్వతమ్మ, లక్ష్మి, కాళీమా, అంబిక, వాణి, పాపమ్మ, సునీత, పుష్ప, లక్ష్మి, నాగమణి, చిన్ని, దట్ల రాణి తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిలో బి.జె.పి గావ్ చలో – బస్తీ చలో కార్యక్రమం

## దేవాలయాల శుద్ధి – కరసేవకులకు చిరు సత్కారం

## ముద్రలోన్ లబ్ధిదారుల ఆత్మీయ పలకరింపు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ వనస్థలిపురం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం వనస్థలిపురంలో గావ్ చలో – బస్తీ చలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు వనస్థలిపురం కాంప్లెక్స్‌లోని శ్రీ మహంకాళీ దేవాలయాన్ని శుద్ధి చేయడం, అయోధ్య కర సేవకులు దామోదర్‌రెడ్డిని కలిసి చిరు సత్కారం చేశారు. కాలనీలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన ముద్ర లోన్ పొందిన రాజేశ్వరి ఆర్.కె. శారీస్ కలెక్షన్స్ ను సందర్శించి ఆత్మీయ పలకరింపు లాంటి కార్యక్రమాలు చేశారు. బిజెపి శ్రేష్ట కార్యకర్త నరసింహచారిని వారి స్వగృహంలో కలిసి చిరు సత్కారం గావించారు. అనంతరం కాపు సంఘం నాయకులు జవహర్‌ను కలిసి కాలనీలలో ఉన్న సమస్యలు, అభివద్ధి తదితర విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కళ్లెం రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, నూతి శ్రీనివాస్, తడకమళ్ల విజయ్‌కుమార్, నూతి శ్రీకాంత్‌రె డ్డి, నరసింహారావు, అరుణ్‌జోగి, శ్రీనివాస్‌రెడ్డి, నరసింహాచారి, రాజు, అశోక్, అనిల్‌కుమార్, భాస్కర్ రావు, రక్షిత్‌రెడ్డి, కొత్త అభినందన్‌గౌడ్, దయాకర్‌చారి, మహిళా మోర్చా నాయకులు రోజ, మాధవి, యువ మోర్చా నాయకులు దుర్గ, జీతు, వెంకటేష్, రఘు, ప్రసాద్, సునీల్, రాజేష్, లక్కీ, కుశాల్, తక్షిల్, రమణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వారికి బిజెపి నాయకులు కాటం క్రాంతిగౌడ్ ధన్యవాదాలు తెలుపుతు రానున్న మూడు రోజులు జరుగనున్న పార్టీ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్ ఎన్ వసంత

## ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః మండుతున్న వేసవిలో వాహనచోదకులు, ప్రయాణికులు, పాదచారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్ వసంత తెలిపారు. కార్పోరేషన్ కార్యలయం ఎదుట ఉన్న ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం (బస్ షెల్టర్) వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ వపంత మాట్లాడుతూ...వేసవిలో కార్యాలయానికి వచ్చే ప్రజల దాహర్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నీటిబొట్టు ఎంతో విలువైనదని, నీటిని వృధా చేయవద్దని సూచించారు. రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయుట కోసం సేవకులు, యువకులు ముందుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో డీఈ మాధవచారి, ఆర్ఓ వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రద్దీని నియంత్రించి వేగవంతమైన ప్రయాణం ఈ ప్రాజెక్టు యొక్కప్రాధాన్యత : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రియదర్శినీ పార్క్ సమీపంలో ఉన్న సరూర్ నగర్ చెరువు వద్ద ప్రతిపాదిత నూతన బ్రిడ్జ్ నిర్మాణ ప్రదేశాన్ని బుధవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి పరిశీలించారు. పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ బారి నుండి విముక్తి కలిగించడం, ప్రయాణికులకు వేగవంతమైన రవాణా మార్గాన్ని కల్పించడం, మరియు స్థానిక వాణిజ్య కార్యకలాపాలకు ప్రోత్సాహాన్ని అందించడమే ప్రధాన లక్ష్యం గా రూ. 595 లక్షల అంచనా వ్యయంతో రూపొందించబడిన ఫైల్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యలు తగ్గి, వ్యాపార అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల వృద్ధికి దోహదపడనుందనీ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రజలకు గణనీయమైన ప్రయోజనం కలుగుతుందని ఆశిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో అధికారులు అదనపు కమిషనర్ శివకుమార్ నాయుడు , జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ , సీఈ (మెయింటెనెన్స్) రత్నాకర్ , సి ఈ (ఎస్ ఎన్ డి పి) కోటేశ్వరరావు , ఈ ఈ(లేక్స్) నారాయణ , ఈ ఈ (ఎస్ ఎన్ డి పి)రవి శంకర్ , డి సి సేవాలాల్ , డి ఈ కార్తిక్ , ఎస్ ఎన్ డి పి ఈ ఈ వెంకట్ కిరణ్ , డి ఈ రవిచంద్ , ఏ ఎం హెచ్ ఓ నాగేశ్ నాయక్ , ఏ ఈ(ఇరిగేషన్) సతీష్ , ఏ ఈ(ఇంజినీరింగ్) కీర్తి , వెటర్నరీ అధికారి యాదగిరి లు పాల్గొన్నారు. మరియు నాయకులు పుల్సం శ్రీధర్ గౌడ్, కంది కంటి శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ప్రేమ్ నాథ్ గౌడ్, రోహిత్ రెడ్డి, రాజు, ఆదర్శ్, మనోజ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## పార్టీబలోపేతానికి కృషిచేసిన వారిని పార్టీ గుర్తిస్తుంది : కే.ప్రసన్నారామ్మూర్తి

రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్‌పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారని పార్టీ గుర్తిస్తుందని హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తి పేర్కొన్నారు .ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్‌ను ఆమె అభినందించారు. ఈ వేడుకలో కే.రోహిత్,బీఆర్ఎస్‌సీనియర్ నేత కే.రామ్మూర్తిలల్లూ (ఖైరతాబాద్ )పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి..

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ కాలనీ కి చెందిన మడపతి దివ్య అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,75,000/- రెండు లక్షల డెబ్భై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని.. తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన చైర్మన్ పిఏసి ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా ఎన్ మల్లేష్ నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మాల సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షునిగా ఎన్ మల్లేష్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు బరిగల వెంకటస్వామి ప్రకటించారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో మల్లేష్ కు నియామక పత్రాన్ని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు మన్నెం వీరస్వామి, జెట్టి విజయ్ కుమారులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు అందజేశారు. అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ... సమర్థుడు, మాటకారి ,ధైర్యశాలి , స్నేహశీలి అయిన మల్లేష్ ను గ్రేటర్ అధ్యక్షుడిగా నియమించడం శుభ పరిణామం అన్నాడు. పదిమందికి సాయం చేసే గుణం ఉన్న నేతగా గ్రేటర్ లో అందరికీ సుపరిచితుడని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రేటర్ అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు, ఇతర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మాల జాతి ప్రగతికి తన శక్తి వంచన లేకుండా పాటుపడతానని చెప్పారు. గ్రేటర్ లోని మాలలను కూడగట్టి అన్యాయాలపై పోరాటాలు జరుపుతానని అన్నారు. మాలలు రాజకీయాలకతీతంగా విభేదాలు మరిచి ఐక్యతతో రాజ్యాధికారం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.

## కవయిత్రి కే.లలితకు 'సాహిత్య కళామణి' బిరుదు ప్రదానం..



ముషీరాబాద్, మేజర్ న్యూస్ ః రామదాసు సాహితీ కళా సేవాసంస్థ ద్వితీయ వార్షికోత్సవ ం త్యాగరా యగానసభలో ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలో ప్రముఖ కవయిత్రి కే.లలిత(రాంనగర్)కు 'సాహిత్యకళావుణి' బిరుదును ప్రదానం చేసారు. ఈ సందర్భంగా కే.లలితను ఘనంగా సత్కరించి సర్టిఫికేట్, మెమెంటో అందించారు. డా.దూతరామకోటేశ్వరరావు తో పాటు పలువురు సాహితీవేత్తల సమక్షంలో కవయిత్రి లలిత ఈ పురస్కారాన్ని అందుకున్నారు. తనకు ఈ అవార్డును స్వచ్ఛంధంగా ప్రదానం చేసిన సంస్థకు కవయిత్రి కే.లలిత కృతజ్ఞతలు తెలిపారు.ఇది తన కవితాప్రతిభకు గీటురాయిగా తాను ఆనందిస్తున్నట్లు ఇది మరింత బాధ్యతను తనపై మోపిన్నట్లైందని కవయిత్రి లలిత పేర్కొన్నారు.

# ఎలక్ట్రానిక్ తయారీలో భారత్‌కు వెలుగు అవకాశాలు : అమెరికా నిర్ణయంపై ఐఈఎస్‌ఎ స్పందన

IESA™ INDIA ELECTRONICS & SEMICONDUCTOR ASSOCIATION
Taking India to ESDM Leadership

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : స్మార్ట్‌ఫోనులు, మినీకంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలపై దిగుమతి పన్నులను తాత్కాలికంగా ఉపసంహరించిన అమెరికా ప్రభుత్వం నిర్ణయాన్ని ఇండియా ఎలక్ట్రానిక్స్ మరియు అర్ధసంచాలక వస్తువుల సంఘం (ఐఈఎస్‌ఎ) హర్షించింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ, అమెరికా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచ ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులకు తాత్కాలిక ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఇది సర్వాంగీణ వాణిజ్య విధానంలో మార్పుకు బదులుగా వ్యూహాత్మక పునఃపరిశీలనకు సంకేతమని తెలిపారు. సరఫరా గొలుసుల్లో ఏర్పడే అంతరాయాలను తగ్గించడంలో ఈ చర్య ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా సంస్థలు తమ ఉత్పత్తి కేంద్రాలను విభజించుకోవాలనే ధోరణిలో ఉన్న ఈ సమయంలో, భారతదేశం ప్రధాన ప్రత్యామ్నాయంగా ఎదగడానికి ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా సంవత్సరానికి సుమారు రెండు లక్షల యాభై వేల కోట్ల రూపాయల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను దిగుమతి చేసుకుంటోంది. వాటిలో ముప్పై శాతం చైనా నుండి వస్తున్నాయని, భారతదేశం నుండి మాత్రం సుమారు ఒక్క లక్షా పన్నెండు వేల కోట్ల రూపాయల వరకే ఎగుమతులు జరుగుతున్నాయని వివరించారు. ఇంకా విస్తరించే అవకాశాలు ఎంతో ఉన్నాయని చెప్పారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న ఉత్పత్తి ప్రోత్సాహక పథకం, అర్ధసంచాలక ఇండియా ప్రణాళిక, ప్రారంభ సంస్థలకు మద్దతుగా ఉన్న కార్యక్రమాలు, మరియు అనుకూల రాష్ట్ర విధానాలు ఈ రంగ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. దేశీయ కంపెనీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వ్యూహాలను పునఃఆలోచించుకోవాలి, ప్రపంచ సరఫరా గొలుసుల్లో తమ స్థానం బలపరచుకోవాలని సూచించారు. ద్వైపాక్షికంగా వాణిజ్యాన్ని ఐదు లక్షల కోట్ల డాలర్ల వరకు పెంచాలనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని, రెండు ముఖ్యమైన అంశాలపై తక్షణ చర్య అవసరమని పేర్కొన్నారు. మొదటిది, భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని త్వరితంగా చేపట్టాలి. రెండవది, అమెరికా ఆధారిత మరియు అంతర్జాతీయ కంపెనీలతో కలిసి భారతదేశంలోని ఉత్పత్తి సంస్థలు ఒప్పందాలు చేసుకొని వాటిని వేగంగా అమలు చేయాలి. ఈ మార్పును భారతదేశం ఒక అవకాశంగా తీసుకొని, విశ్వసనీయత కలిగిన, పోటీ సామర్థ్యం ఉన్న ప్రపంచ ఎలక్ట్రానిక్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని ఆయన సూచించారు.

# ‘ఉజ్వల’ పురస్కారాల ప్రదానం..



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : ఉజ్వల సాంస్కృతిక సామాజిక స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది నంది పురస్కారాలు 2025–ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. దైవజ్ఞశర్మ సరస్వతీ ఉపాసకులు, శివనరసింహన్ స్వామి కేరళ జ్యోతిష్య నిపుణులు, ఎస్ఆర్ పార్ధసారధి రెడ్డి పారిశ్రామికవేత్త,శంకర్(సామాజిక వేత్త,అంబర్‌పేట), ఆధ్యాత్మిక వేత్త దైవజ్ఞశర్మ, బి.బాలరాజు ముదిరాజ్(గౌతం ఎంటర్‌ప్రైజెస్ ఎండి), డా.వీరభోగ వసంతరాయలు ప్రజాపతి వైద్యులు, డా.ఎస్‌రాజు గురుస్వామి మహాోష్ట సేవా సంఘం, వినోధ్‌కన్న గురుస్వామి ఉప్పల్–విశిష్ట , గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఉజ్వల ఉగాది నందిపురస్కారాలను వివిధ రంగాలకు చెందిన 30మంది ప్రతిభావంతులకు ప్రదానం చేసారు. ఉజ్వల అధ్యక్షురాలు యం.లక్ష్మి సభకు అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు నూనె సతీశ్‌యాదవ్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## చల్లని మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచు కొని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి 140 డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో పాదచారులు, వాహనదారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు వేసవి కాలం ఎండలను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేసి నట్లు చెప్పారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని ప్రధాన మైన కూడళ్ళలలో నెల రోజులపాటు ప్రజలకు ఈ చలి వేంద్రాల ద్వారా చల్లటి బట్టర్ మిల్క్ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఈ రోజు మల్కాజిగిరి చౌరస్తా లో బట్టర్ మిల్క్ పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌసుద్ధీన్, మొర శ్రీకాంత్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, శ్రీశైలంముదిరాజ్, రాజు, మురళి, అరుణ్, కార్తీక్, కిషోర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

–కళాశాలల్లో అవగాహన సమావేశాలు –పోటీలను రద్దు చేయాలంటు కలెక్టర్‌కు మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో గురువారం నగరంలోని పలు కళాశాలల్లో కరపత్రాలతో అందాల పోటీల పట్ల అవగాహన సమావేశాలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి తెలంగాణలో జరిగే 72వ మిస్‌వరల్డ్ పోటీలను రద్దు చేయాలని తక్షణం పరిష్కరించాల్సిన ఎన్నో సమస్యలు ఉండగా బ్యూటీ కాంటెస్ట్ లపై కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడం సబబు కాదని అందాల పోటీలను రద్దు చేయాలని కోరుతు వినతి పత్రాన్ని అందజేశబూరు. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ, స్వరూప, చైతన్య, మహిళా సంఘం కార్యదర్శి శ్రీదేవి, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రేమలత, భారతి, సిఎంఎస్ నాయకులు సావిత్రి, పివైఎల్ నాయకులు ప్రదీప్, రవి, పిడిఎస్‌యు నాయకులు మహేష్, శ్రీను, పిఒడబ్ల్యు లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి ‘శశిబాల’కు స్వరలయ సత్కారం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ‘స్వరలయ’ సాంస్కృతిక సేవా సంస్థ, ఆదిలీల ఫౌండేషన్(డా.ఎస్. ఆదినారాయణ, న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి, ప్రశంసాపత్రాల రూపశిల్పి, చేబ్రోలు శశిబాల(శ్రీకీర్తనా ఫౌండేషన్ , వ్యవస్థాపక అధ్యక్షురాలు)కు త్యాగరాయగానసభలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ‘అభినందన మందార మాల’ శీర్షికన సినీసంగీత విభావరి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోమన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిరోమణి డా.వంశీరామరాజు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.. ఎస్వీ రమణమూర్తి, ఎస్ ఆర్ ప్రభాకర్ ఈ వేడుకను సమన్వయం చేసారు. వైయస్ రామకృష్ణ డా.సియిసింధూర, ఎస్ఆర్ ప్రభాకర్, సాయిమేఘన, ఇందునయన, తుషారనిలయ,కేవీజి ఆనంద్–సినీగీతాలను ఆలపించారు.

## సత్తయ్య, ఉపేందర్‌లకు ‘దళితరత్న’ అవార్డు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలువురు బీఆర్ఎస్ నాయకులకు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ‘దళితరత్న’ అవార్డు లభించింది. మల్కాజిగి రి, మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలం గాణ ఉద్యమకారులు దుంబాల సత్తయ్య, ఉపేందర్, మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ‘దళిత రత్న’ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని మౌలాలికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత మోనార్ భాగ్యానంద్ రావు, ఉపాధ్యక్షుడు బుద్ది నర్సింగ్ రావు తదితరులు అభినందించారు.

## ఘనంగా పోచమ్మ బస్తీ స్థానిక పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సరోజినీదేవి కంటి ఆసుపత్రి వెనుకనగల పోచమ్మ బస్తీలో స్థానిక పోచమ్మ బస్తీ స్థానిక పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు బస్తీ అధ్యక్షులు ఎస్.రాజయ్య, ప్రధాన కార్యదర్శి బి. రమేష్ కుమార్,కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి భారీ పుదీనా దండనువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి.ఎన్.జి.ఓస్.కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ విచ్చేసి, భారీ కేక్‌ను కట్‌చేసి,అందరికి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్‌తోపాటు బి. శంకర్,బాలాజీ గోస్వామి, జి. కృష్ణ, రవీందర్,వెంకట్,శివ,మహేష్‌గౌడ్,బిట్టు, వీరు,యాదగిరి, నవనీత్,శ్రీనివాస్,యాదయ్య, రాజు, పురుషోత్తం,గొండేల ఆశోక్,హనుమంత్‌ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

## పారిశుద్ధ్యం పక్కా ప్రణాళికతో జరగాలి ..

సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ బుధవారం హిమాయత్ నగర్ డివిజన్లో పర్యటించారు. ఈ మేరకు నారాయణగూడ, విటల్వాడీ బస్తీలలో రోడ్లపై పోసిన మట్టి దిబ్బలను జిహెచ్‌ఎంసి వాహనంతో తొలగించారు. నూతన భవన నిర్మాణదారులు పారిశుద్ధ్యం పట్ల అవగాహనతో ఉండాలని చెప్పారు. నిర్మాణంలో ఏర్పడిన వ్యర్థాలను నిర్లక్ష్యంగా రోడ్లపై వేయకూడదని వారికి అవగాహన కల్పించారు. మార్కెట్లు, వాణిజ్య సముదాయాల వారు సైతం పారిశుధ్యం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నిర్లక్ష్యంతో చేసిన వ్యర్ధపనులకు.. నిండు జీవితాలు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు . కనుక డివిజన్లో పారిశుద్ధ్యం పక్కా ప్రణాళికతో అమలు జరగాలని కార్మికులు, ఎస్‌ఎఫ్‌ఏ లకు సూచించారు. ఈ విషయంలో ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ హేమలత అప్రమత్తతో వ్యవహరించి డివిజన్ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.

## ‘అమరవీరుల’ స్థూపం వద్ద నివాళులు అర్పించిన దాసోజు



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఎమెల్సీగా దాసోజు శ్రవణ్ (బీఆర్ఎస్ )బుధవారం ప్రమాణస్వీకారం చేసారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద దాసోజు ఘననివాళులు అర్పించారు. దాసోజుతోపాటు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చాయి. మాజీ మంత్రి హరీశ్‌రావు,ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ ,మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర,దేశపతి శ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సమాజం నేతలు తరలి వచ్చారు. దాసోజుకు అభినందనలు తెలిపారు.

# భూరిజిస్ట్రేషన్ స్లాట్ విధానాన్ని రద్దు చేయాలి

## -మల్కాజిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరుల నిరవధిక నిరసన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచిన భూరిజిస్ట్రేషన్ స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని మల్కాజిగిరి డాక్యుమెంటరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చేకొండ నరేష్ బాబు కోరారు. ఈ మేరకు బుధవారం మల్కాజిగిరి డాక్యుమెంట్ రైటర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట దస్తావేజు లేఖరులు తమ నిరసనను వ్యక్తం చేశారు. అంతకు ముందు వారు, తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసి వేసి శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు మంగళవారం నుండి నిరవధిక నిరసన కార్యక్రమాలను చేపట్టారని చెప్పారు. ఇందు లో భాగంగానే 2 రోజులుగా మల్కాజిగిరి లో దస్తావేజు లేఖరులు అందరం ఏకమై నిరసన చేపట్టినట్లు తెలిపారు. స్లాట్ విధా నం అమలు జరిగితే ప్రభుత్వం దస్తావేజు లేఖరులు అందరూ రోడ్డున పడి పోతామని, తమ కడుపు కొట్టే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక కుటుంబంలో పై కనీసం 4 గురు చొప్పున 400 మంది దస్తావేజుల వెనుక 1600 మంది కుటుంబ సభ్యులు రోడ్డు పాలయ్యే దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందారు. ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథం తో స్పందించి, మ స్లాట్ విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరి న్యాయమైన డిమాండ్ సాధన కోసం తలపెట్టిన నిరసనకు బిజెపి మాజీ కౌన్సిలర్ గౌలికర్ ఆనంద్, బీఆర్ఎస్ నాయ కుడు ఏ.కృష్ణ, వెంకట్, వినయ్, సాయి, సోను తదితరులు తమ మద్దతు తెలిపి ఈ నిరస నలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్, సూర్యకుమారి, ప్రభాకర్, హిమజ, జ్యోతి, శంకర్,రూప,సుధీర్ యాదవ్, సంతోష్ యాద వ్, శ్రీకర్, వారణాసి ప్రశాంత్, మురళి, వంశీ, ఈశ్వర్, రామిరెడ్డి, సంతోష్ జైన్, దుర్గ భవా ని, యూసుఫ్, శ్రీధర్ నాయుడు, టి.రాఘవేం ద్ర, పి.కృష్ణ, దుర్గా మప్రసాద్, కే పి ప్రసాద్, యాదగిరి, శంకర్, జనార్ధన్, ఉడుత నవీన్, సాయి, సుందర్, ఉపేందర్ రెడ్డి, మునిపాల అనిల్, చింటూ అలియాస్ రాజశేఖర్, సాయి నరేష్, కమల్ రాజ్, ప్రతిభ, సుమన్, కె.కృష్ణ, సి.సాయి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో మౌలిక వసతుల కల్పన కృషి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ కాలనీలోని మూడవ లైన్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్య అలానే కాలనీ లో పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అల్లాపూర్ సొసైటీ కాలనీలోని మూడవ లైన్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్య వల్ల నిత్యం ఇబ్బందిగా ఉన్నదని కాలనీ వారి విజ్ఞప్తి మేరకు తక్షణమే స్పందించి అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా వీధి దీపాల సమస్యను కూడా వెంటనే సరిచేయాలని అన్నారు. కాలనీ లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై అన్ని డిపార్ట్మెంట్ వారిని సమన్వయ పరచి, ప్రతి సమస్యను వివరించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పలు కాలనీ లలో ప్రజల వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు. కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి ఏఈ ప్రియాంక, సూపర్వైజర్ నరేంద్ర, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్ మెన్ సుధాకర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సాహితీవేత్త బిరుదురాజు రామరాజు శతజయంతి సదస్సు...!



రవీంద్రభారతి,మేజర్న్యూస్ : సాహిత్యఅకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం సంయుక్త ఆధ్వర్యంలో సాహితీవేత్త బిరుదురాజు రామరాజు శతజయంతి సదస్సును సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. సాహిత్యఅకాడమీ తెలుగు సలహామండలి సంచాలకులు సి.మృణాళిని సదస్సును ప్రారంభించారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉడయవర్లు సభకు అధ్యక్షత వహించారు. జీవితాంతం సాహిత్యసమార్చన చేసిన దీక్షాపరుడు బిరుదురాజురామరాజు అని జానపదం తరగని ఘని అని ,జానపదంపై బిరుదురాజు వేసిన పరిశోధనా మార్గం ఇప్పటికీ అనుసరణీయంగా ఉందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు(ముఖ్యఅతిథి) పేర్కొన్నారు.తన గురువు బిరుదురాజు షష్టిపూర్తి సంచికలో తాను మంచి వ్యాసం రాసానని తెలిపారు.'పరిశోధకా.'అంటూ తనను సంభోదించేవాడని అన్నారు. ఆంధ్రయోగుల జీవిత విశేషాలను సేకరించి అక్షరీకరించిన ఘనుడు బిరుదురాజు అని పేర్కొన్నారు. ఆయన జీవితం ధన్యమని అన్నారు.అమ్మంగి వేణుగోపాల్ కీలకోపన్యాసం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దాదాపుగా అన్ని జిల్లాలు పర్యటించి జానపద సాహిత్యాన్ని బిరుదురాజు వెలికితీసారని,ఎన్నో తాళ్ళపత్రగ్రంథాలను పరిశీలించి విలువైన సమాచారాన్ని సేకరించారని, జానపదులతో ముచ్చటించి ఎన్నో జానపదాలను తన పరిశోధనలో పొందుపరిచారని అన్నారు. ఆంధ్రయోగుల జీవితాలను ఎంతో పరిశోధించి రాసారని రామరాజు కృషి గొప్పదని అన్నారు. కే.లీలావతి.పాకనాటి జ్యోతి, కంచి విజయలక్ష్మి,సీహెచ్ లక్ష్మణ చక్రవర్తి,కే.విద్యావతి, టి.గౌరీశంకర్, సంగిశెట్టి శ్రీనివాస్,సాగి కమలాకరశర్మ, కాంచనపల్లి గోవర్ధన్‌రాజు,తిరునగరి దేవకీదేవి, వీసీ సూర్యధనుంజయ్, శ్రీరంగాచార్య, పద్మలు స్మారకోపన్యాసాలు చేసారు.స్మారక సంచికను ఆవిష్కరించారు. బిరుదురాజు కుటుంబసభ్యులు -రఘునారాయణరాజు, యాదవరాజు, ప్రతాప్‌రాజు, అనిల్‌కుమార్, ఆదిత్యభట్, రుక్మిణి ,డా.భట్టు లక్ష్మీనారాయణరాజు, రుద్రవరం సుధాకర్, మహతికీర్తన, మధుకర్, దినకర్, అఖిల,కాంచనపల్లి రాజౌరాజు, హరికేసరి, నాగరాజు,రత్నశ్రీ, డి.స్వామి,డి.సుజాత పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచన ముగ్గురికి ఆదరణ ఫౌండేషన్ ఎక్సలెన్స్ అవార్డులు






కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆదరణ ఫౌండేషన్ వారు 22వ వార్షికోత్సవ సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డ్స్ లో భాగంగా రాందేవ్ రావు ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్ ఈ సంవత్సరం అవార్డు ఆదరణ ఫౌండేషన్ సత్కరించారు. ఈ అవార్డు కొరకు వ్యవస్థపాక అధ్యక్షులు రఘునాథ్ బాబు రాందేవ్ రావు ఆస్పత్రి రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్, ఆసుపత్రి సీనియర్ మేనేజర్ కల్పన కు అవార్డు ను ప్రధానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అత్యంత అనుభవం కలిగిన వైద్య రంగంలో 50 సంవత్సరాల, దేశ రక్షణ లో 30 సంవత్సరాల తమ జీవితాలను త్యాగం చేసిన కమలాకర్ ఆర్మీ నుండి రిటైర్ అయ్యాక రాందేవ్ రావు చారిటబుల్ ఆసుపత్రి అభివృద్ధి లో తన అనుభవన్ని ఆసుపత్రి ని మరింత ముందుకు తీసుకెళ్లడం లో, తద్వారా సమాజాన్ని సేవ చెయడంలో ముందుంటారు. అదేవిధంగ వైద్య రంగంలో హీలింగ్ తృ హస్త రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ ఐనటువంటి లక్ష్మి కమలాకర్ , అటు సంసార భాద్యతలను వైద్య రంగంలో ఈ రేఖి థెరపీ ని ప్రజల్లోని కి తీసుకొని వెల్లి అనేక రకమైన రుగ్మతలనుండి ప్రజలను విముక్తి చేశారు. దేశం మొత్తం మీద సుమారు 800 మంది పై చిలుకు విద్యార్థులను తయారు చేయడమే కాకుండ, 1100 మంది గ్రాండ్ మాస్టర్ ల ను తయారు చేసిన ఘనత లక్ష్మి కమలాకర్ దక్కుతుంది ఈ సందర్భంగా వారిని సత్కరించుకోవడం ఆదరణ ఫౌండేషన్ అదృష్టం గా భావిస్తుంది అని రఘునాథ్ బాబు తెలిపారు. కల్పన మంతెన ప్రార్థించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్న అనే నానుడిని ఆదర్శం గా తీసుకొని అతి పిన్న వయసులో సేవరంగం వైపు దృష్టి సారి%శీ%చి వారికి సొంతగా ఒక సాఫ్ట్ వేర్ కంపెనీ ఉన్న అతి తక్కువ వేతనానికి రాందేవ్ రావు ఆసుపత్రి యాజమాన్యం యొక్క సమాజానికి సేవ చేయాలనీ ఉద్దేశాన్ని ప్రజల్లోనికి తీసుకువెళ్ళటానికి అనేక రకమైన రాందేవ్ రావు ఆసుపత్రి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒక పుష్కర కాలం నుండి రాందేవ్ రావు ఆసుపత్రి వారు చేస్తున్న సేవ కార్యక్రమం లో తనదైన ముద్రను వేసి అటు కుటుంబ బాధ్యతలను ఉద్యోగ భాద్యతలను సరిసమానం గా నిర్వర్తిస్తున్నారు .వీరిని సత్కరించుకోవడం ఆదరణ ఫౌండేషన్ వారు గొప్ప అదృష్టం గా భావిస్తున్నాను తెలిపారు.

# సలహాదారుల కోసం 'జీతో అప్నా ఘర్' పోటీ ప్రారంభం

paisabazaar.com
HAR SAPNA HOGA SACH

హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యుత్తమ పని తీరు కనబరిచే సలహాదారుల కోసం 'జీతో అప్నా ఘర్' పోటీ ప్రారంభించామని పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ తెలిపారు. వినియోగదారులకు ఉచితంగా క్రెడిట్ స్కోర్ అందించే ప్రముఖ డిజిటల్ మార్కెట్ ప్లేస్ ఇదన్నారు. 'హర్ సప్నా హెూగా సచ్' అనే పైసాబజార్ కొత్త బ్రాండ్ లక్ష్యానికి అనుగుణంగా ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇది ఉద్యోగుల కలలను నెరవేర్చడంలో తోడుగా నిలవనుందని తెలిపారు. ఈ పోటీలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో సలహాదారులు ఇంటిని గెలుచుకునే అవకాశం కలదన్నారు. ఇంకా నగదు బహుమతులు, మంచి గుర్తింపు లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. దీంతో పాటు 'ఎమర్జింగ్ స్టార్స్' పోటీని కూడా ప్రారంభించామన్నారు. ఇది గత ఆర్థిక సంవత్సరంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించిన ఉద్యోగులను గుర్తించడానికి రూపొందించామని పేర్కొన్నారు. ఈ 'ఎమర్జింగ్ స్టార్స్' పోటీలోని ఉద్యోగులు కారు, ఇతర బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందన్నారు. మనం చేసే ప్రతి పనిలోనూ ప్రజలే కేంద్రబిందువు అన్నారు. 'జీతో అప్నా ఘర్' పోటీ వ్యక్తిగత, వృత్తిపర వృద్ధికి మద్దతు ఇస్తుందన్నారు. మా బ్రాండ్ ఉద్దేశ్యం 'హర్ సప్నా హెూగా సచ్'లో భాగంగా మా ఉద్యోగుల విజయం నేరుగా వినియోగదారులకు, సంస్థ దీర్ఘకాలిక వృద్ధికి దారి తీస్తుందని నమ్ముతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పైసాబజార్ సేల్స్ హెడ్ సచిన్ వాసుదేవా మాట్లాడుతూ వినియోగదారుల కోసం అవిశ్రాంతంగా పని చేసే సలహాదారులను గుర్తించడం, ప్రతిఫలం ఇవ్వడంపై దృష్టి సారించామన్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచే వారు వృద్ధి చెందడానికి, విజయం సాధించడానికి, రీవార్డ్ కావడానికి ఇది ఒక అవకాశం అన్నారు. ఇవి ప్రతి ఉద్యోగి కెరీర్ వృద్ధికి స్పష్టమైన మార్గాన్ని అందించనున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రతిభను గుర్తించడం ద్వారా పైసాబజార్ ఒక ఉత్తమమైన యజమానిగా మారడానికి కట్టుబడి ఉందన్నారు. 'జీతో అప్నా ఘర్', 'ఎమర్జింగ్ స్టార్స్' వంటి ప్రోత్సాహకాల ద్వారా ఉద్యోగులు వ్యక్తిగత, వృత్తిపర ఆకాంక్షలను సాధించడానికి, కంపెనీ వృద్ధి కోసం బలమైన, నిబద్ధత కలిగిన బృందాన్ని నిర్మించడానికి అవకాశం ఇస్తుందన్నారు.

# తాజ్ దక్కన్‌లో స్త్రీ సమ్మిట్ 2.0 2025 కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్‌లో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్యక్షతన అస్సేలెరేట్ యాక్షన ఫర్ ఉమెన్ ఏంపవర్‌మెంట్ స్త్రీ సమ్మిట్ 2.0 2025 ప్రారంభోత్సవ మొదటి రోజు సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన గావించి,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో పలు ప్రాంతాలనుంచి మేధావులు,వివిధ స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,మహిళా పోలీసు ఉన్నతాధికారులు,మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కి నూకలు చెల్లాయి

**- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**

**- హయత్ నగర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ పరిశీలన**





హయత్ నగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకంతో బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని, అందుకే ఆ పార్టీ నాయకుడు హరీష్ రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మండిపడ్డారు. హయత్ నగర్ పాత గ్రామంలోనీ రేషన్ షాపును మధుయాష్కీ బుధవారం సాయంత్రం సందర్శించారు. సన్న బియ్యం అందుతున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారంతా కూడా సన్న బియ్యాన్ని ప్రభుత్వ అందిస్తుండడంపై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుంటే ఓర్వలేక నూకలు వస్తున్నాయంటూ అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయని ఎద్దేవా చేశారు. పేదలకు సన్న బియ్యం అందజేయడం నా కల అని సీఎం రేవంత్ రెడ్డి అందిస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని వందల కోట్లు అయినా సరే సన్న బియ్యం అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు . మాజీ మంత్రి హరీష్ రావు... సన్న బియ్యం పథకంతో నీ పార్టీకి నూకలు చెల్లుతున్నాయని అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నావని విమర్శించారు. ప్లాస్టిక్ బియ్యం నూకలు అంటూ అబద్ధాలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. ఎక్కడైనా నూకలు కనపడుతున్నాయా..? వచ్చి చూడాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ ప్రభుత్వం మంచి పని చేసినప్పుడు సమర్ధించాలని అన్నారు. సన్న బియ్యం పథకంతో నిరుపేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని, పేదలు సంతోషంగా ఉండాలన్నదే రాహుల్, గాంధీ సోనియా గాంధీ కోరుకుంటునని చెప్పారు. ఎన్ని కోట్లు ఖర్చు అయిన సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దాసారం బస్తీ గుడిసెవాసులకు తగిన పరిష్కారం చూపుతాం : కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: దాసారం బస్తీలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి తగిన పరిష్కారం చూపుతామని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఇటీవల దాసారం బస్తీలోని ఖాళీ స్థలంలో నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.ఈ క్రమంలో ఆమె బస్తీని బుధవారం సందర్శించారు.బస్తీలోని గుడిసెవాసులతో మాట్లాడుతూ ఏండ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి అకస్మాత్తుగా ఖాళీ చేయమంటే వారు ఎక్కడకు వెళ్ళాలో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు.చాలా మంది దినసరి కూలీ, ఇతర పనులు చేసుకునేవారని అన్నారు.గూడు కరువైతే ఎక్కడ నివసించాలని ఆవేదన చెందుతున్న నిరుపేదల బాధను తాను అర్థం చేసుకోగలనని చెప్పారు.స్థలం విషయమై వాస్తవాలను తెలుసుకొని ప్రభుత్వ సహకారంతో అమోదయోగ్యమైన పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు.కోట నీలిమతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఇన్ఫినిటీ మాల్‌లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం

**హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ అప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, పాల్గొన్నారు.

## పెన్షన్ కేసుల పరిష్కారంకోసం ఈనెల 25న పింఛన్ కమిటి సమావేశం-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః హైదరాబాద్ జిల్లాలో వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న పింఛన్ కేసులు సమీక్షించి,పరిష్కరించడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో పించన్ కమిటీ సమావేశంను ఈనెల 25వ తేదిన నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. పెండింగ్ పింఛన్ సమస్యలు ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు ,పింఛన్‌దారుల పింఛన్ కేసులను త్వరగా పరిష్కరించడానికి అన్ని శాఖలనుంచి అధికారులు సంబంధిత పించణదారులతోపాటు పూర్తి సమాచారం,సంబంధిత రికార్డులతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## చిలకలగూడాలో అక్రమ నిర్మాణాలు.. చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకలగూడాలో ఎక్కడ చూసినా పరిమితులను మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఫిర్యాదు చేస్తే ఇప్పటి వరకు నామమాత్రం కూడా ఎటువంటి చర్యలు టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకోకపోవడంపై సర్వత్రా అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. చిలకలగూడాలో పరిమితులను మించి నిర్మాణం కొనసాగిస్తున్నారని ఫిబ్రవరి 7న స్థానికులు ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు వరకు ఎటవంటి చర్యలు తీసుకోకపోగా పై నుండి మళ్లీ పరిమితులు మంచి 2 అంతస్తులు అదనంగా నిర్మించారు. ఇప్పటికైనా సంబంధిత టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పేద విద్యార్థులకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న : ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ .. ప్రతిభ ఉన్నా సరే అనుకున్న లక్ష్యాల్ని, ఉన్నతమైన స్థానాన్ని విద్యార్థులు చేరుకోలేకపోతున్నారు. విద్యార్థులు వెనకబడిపోకుండా ఉండేందుకు నేనున్నానంటూ చేయందించి భరోసా కల్పిస్తున్నారు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్. అన్నా ఆపద వచ్చిందంటే నేనున్నానంటూ వెన్నుదన్నుగా నిలుస్తారు. కష్టం ఏదైనా వారి వెన్నంటూ ఉండి వారి కష్టాలను తన కష్టంగా భావిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తుంటారు. అలాంటి ఓ విద్యార్థినికి అండగా నిలిచారు ఎమ్మెల్యే వివేకానంద. ఆయన అందించిన సహకారం, ఆర్థిక చేయూతతో సంధ్య వైద్య విద్యను పూర్తిచేసి ఎందరికో ఆదర్శంగా నిలిచింది. సూరారం 60 గజాలు తెలుగు తల్లి నగర్ లో నివాసముండే ముదిగొండ లక్ష్మయ్య, లక్ష్మమ్మలకు నలుగురు సంతానం. వీరిలో మొదట ముగ్గురు ఆడపిల్లలు ఝాన్సీ, సంధ్య, కళ్యాణి గాక, ఒక అబ్బాయి ఆదిత్య ఉన్నారు. కుటుంబంలో కొందరు ఆడపిల్లలను భారంగా భావించి చూసే సమాజంలో ఆ పిల్లల తండ్రి లక్ష్మయ్య మాత్రం దినసరి కూలీగా జీవనం కొనసాగిస్తూ చదువులో తమ పిల్లలకు ఉన్న మక్కువను ప్రోత్సహిస్తూ వారి ఆశలకు రెక్కలు తొడుగుతూ సమాజంలోని ఇతరులకు స్ఫూర్తిగా నిలిచేలా చదివించారు. పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఎన్ని ఇబ్బందులు గురైన వెనుకడుగు వేయలేదు. ఈ క్రమంలో చిన్నప్పటి నుంచి చదువులో చురుకుగా ఉంటూ సైన్స్ విభాగంలో తన కూతురు సంధ్య మక్కువను గుర్తించి చదివించగా ఒకటవ తరగతి నుంచి నాల్గవ తరగతి వరకు సూరారం లోని శ్రీరత్న మోడల్ స్కూల్ నందు విద్యాభ్యాసం కొనసాగించిన సంధ్య, ఆ తర్వాత గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి నగరంలోని గౌలిదొడ్డిలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో సీటు సాధించి ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం కొనసాగించారు. 2016వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 9.5 పాయింట్స్ తో ఉత్తీర్ణత సాధించారు. ఆ తర్వాత తన లక్ష్యానికి అనుగుణంగా బైపీసీ విభాగాన్ని ఎంచుకొని గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల నందు 2016 నుంచి 2018 వరకు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించి 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించింది. ఆ తర్వాత 2018 నుంచి 2019 వరకు అక్కడే లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 2019లో జరిగిన నీట్ పరీక్షలో 4,545 వ ర్యాంక్ సాధించి ఎర్రగడ్డలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎంబిబిఎస్ సీటును సాధించింది. అయితే అప్పటికే భారంగా బతుకు జట్కాబండిని ఇద్చుకువస్తున్న లక్ష్మయ్యకు చదువులల్లో పిల్లలు సాధిస్తున్న విజయాలను చూసి ఒకపక్క మురుస్తూనే మరోవైపు వైద్య విద్య పూర్తి చేసేందుకు కట్టవలసిన ఫీజు కట్టలేక సతమతమవుతున్న సందర్భంలో విద్యావంతులు, విద్యాభ్యాస ప్రేరకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆశ్రయించారు. చదువు పట్ల విద్యార్థిని సంధ్యకు ఉన్న ఆసక్తిని, మక్కువను గుర్తించిన ఎమ్మెల్యే వివేకానంద్ ఆ విద్యార్థిని సంధ్యకు అండగా నిలుస్తూ తనను ప్రోత్సహిస్తూ నాలుగు సంవత్సరాల వైద్య విద్యకు అవసరమయ్యే అన్నీ ఖర్చులను తానే పూర్తిగా భరిస్తూ విద్యార్థిని సంధ్యను ప్రోత్సహించారు. ఈ క్రమంలోనే విద్యార్థిని సంధ్య మెడిసిన్ పూర్తిచేసుకొని ఈనెల 14వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో మెడిసిన్ పట్టాను అందుకుంది. వైద్య విద్యను పూర్తిచేయాలన్న తన కలను సార్థకం చేసిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కుటుంబ సభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశీస్సులు అందుకున్నారు. వైద్య విద్యను పూర్తిచేసిన ప్రజా సేవలోకి అడుగుతున్న డాక్టర్ సంధ్యను ఉద్దేశించి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ ఆడపిల్లలు, మగ పిల్లలు అంటూ ఎవరిని తక్కువ, ఎక్కువ చేసి చూడవద్దని అన్నారు. పేదరికంలో పుట్టి వైద్య విద్యను పూర్తి చేయాలన్న సంధ్య ఆశయం తనకు బాగా నచ్చిందని, చదువు పట్ల మక్కువ ఉన్న ఇలాంటి పిల్లలే భావితరాలకు ఆదర్శమని, వారిని ప్రోత్సహించినట్లయితే మరింత మంది పేదలకు వైద్యాన్ని అందించడంతో పాటు రాబోయే తరాలకు మంచి స్ఫూర్తిని పంచిన వారమవుతామన్నారు. సంధ్య రాబోయే రోజుల్లో కూడా మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

## సిసి రోడ్డు పనులు పరిశీలించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని విగ్నేశ్వర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్, ఎఈ మధురిమతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావా లని కోరారు. గత 25 సంవత్సరాల నుండి ఏ పార్టీ నాయకులు, ఏ ప్రజాప్రతిని ధులు తమ కాలనీ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ గెలిచాక, కాలనీలో అభివృద్ధి పనుల విషయమై ప్రత్యే క చొరవ తీసుకుని వివిధ అధికారులతో సంప్రదించి పనులను పూర్తి చేశారని ఈ సందర్భంగా విగ్నేశ్వర నగర్ కాలనీ మహిళ లు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ శ్రవణ్ కుమార్‌కు బీఆర్ఎస్ నేతల అభినందనలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శాసన మండలిలో బుధవారం దాసోజు శ్రవణ్ కుమార్ ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యే క పూజకు హజరైన ఆయనను, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, మౌలాలి డివిజన్ కు చెందిన బీఆర్ఎ స్ సీనియర్ నాయకుడు వంశీ ముదిరాజ్ తమ అనుచరులతో తరలి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్, వంశీ ముదిరాజ్ లు మాట్లాడుతూ ...కష్టించి పని చేస్తే బీఆర్ఎస్ పార్టీలోనే అన్ని వర్గాల వారికి సముచిత పదవులు లభిస్తా యన్నారు. తెలంగాణ ఉద్యమ కారుడు దాసోజు శ్రవణ్ కు, ఎమ్మెల్సీ బాధ్యతలు అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. దాసోజు శ్రవణ్ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అలరించి, ప్రజల కు మరింత సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.

# మారుతి నగర్,ఓల్డ్ మల్కాజిగిరిలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ లో బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఉచిత ట్యాంకర్ ద్వారా చేస్తున్న మంచినీటి సరఫరాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత నెలలో మారుతీనగర్ కాలనీ మహిళలతో కలిసి నీటి సరఫరా సమస్యలపై చాణక్యపురి వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని ముట్టడించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లానని చెప్పారు. ఈ మేరకు వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి, బస్తీలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని పంపిణి చేస్తామని హామీనిచ్చారని ఆయన చెప్పారు. ఇందులో భాగంగా మారుతి నగర్, ఓల్డ్ మల్కాజ్గిరి లలో ఉచితంగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా జరుగుతుంద న్నారు. తదనంతరం కార్పొరేటర్ ఓల్డ్ మల్కాజిగిరిలో పర్యటించి, బోర్ రిపేర్ పనులను పరిశీలించారు.ఇక నుంచి పవర్ బోర్ ను జాగ్రత్తగా వాడుకోవాలని ఆయన, స్థానికులకు సూచించారు. రిజర్వాయర్ లకు పైనుంచి నీటి సరఫరా తక్కువగా ఉండటం వల్ల కొన్ని బస్తిలలో నీటి సమస్య ఉందని, సరఫరా లేనివారు బస్తికి ట్యాంకర్ కావాలం టే తనను సంప్రదించాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్, జైకృష్ణ, సునీ ల్, మహేష్, బాలరాజ్, శ్రీనివాస్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. ఆరెంజ్ పాలీ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : షాపూర్ నగర్ ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటుచేసిన "డాక్టర్ ఆరెంజ్ పాలీ క్లినిక్" ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సేవయే లక్ష్యంగా ప్రజలందరికీ మంచి సేవలు అందిస్తూ సమాజంలో మంచి పేరును సంపాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ పై ఎమ్మార్వో ఆఫీసులో ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్





కొంపల్లి మేజర్ న్యూస్ : సర్వేనెంబర్ 25/2,4 పెట్ బషీర్ బాద్ నందు 2008లో 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం కేటాయిస్తే, ఈ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా 2017లో జిఓ 59 కింద ఏ విధంగా రెగ్యులరైజ్ చేస్తారని, రెండు పట్టాలతో ఎక్కువ ప్రభుత్వ భూమి ఆక్రమించుకోవడంపై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీసులో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 25/2,4 పేడ్ బషీర్ బాద్ కుత్బుల్లాపూర్ మండలం ప్రభుత్వ భూమి దాదాపూ 18 ఎకరాలు రాజీవ్ గృహకల్ప నిర్మాణాల కోసం 2008లో కేటాయిస్తూ భూమిని కూడా వారికి స్వాధీనం చేయడం జరిగింది. ఇదే భూమి నందు 2017లో అప్పటి రెవెన్యూ అధికారులు ఆర్ జి కె ఇండ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలంలో జీవో నెంబర్ 59 ద్వారా 248 గజాల చొప్పున ఇద్దరు వ్యక్తులకి ఏ విధంగా రెగ్యులరైజేషన్ చేశారని ప్రశ్నించారు. ఈ విధంగా రాజీవ్ గృహకల్ప కోసం కేటాయించిన స్థలంలో ఆక్రమ మార్గంలో, నిబంధనలకు విరుద్ధంగా జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులర్ చేయడం చట్ట విరుద్ధమే కాకుండా తక్షణమే రాజీవ్ గృహకల్పనందు రెగ్యులరైజ్ చేసిన విధానాన్ని/పట్టాను రద్దు చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రాజీవ్ గుహకల్ప నిర్మాణానికి అప్పజెప్పాలని కోరారు. ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవడానికి పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమ మార్గంలో రెగ్యులరైజ్ చేసుకోవడమే కాకుండా వారికి చెందాల్సిందానికన్నా ఎక్కువ భూమి ఆక్రమించుకున్న ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమానికి ప్రజలు భాగస్వామ్యం అవసరం..

## వయసు, లింగ భేదమేమీ లేకుండా ఆరోగ్యంతో ముందుకు సాగాలి : డిసిపి సురేష్ కుమార్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఈ నెల 20వ తేదీన ఆదివారం జరగబోయే రన్ 2.0లో వయసు, లింగ భేదమేమీ లేకుండా ఆరోగ్యంతో ముందుకు సాగాలనుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఆరోగ్యపరంగా అవగాహన పెంచేందుకు, సామాజిక సంబంధాలను బలోపేతం చేసేందుకు ఇది మంచి వేదిక అవుతుందని డిసిపి సురేష్ కుమార్ అభిప్రాయపడ్డారు. బుధవారం బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ మియాపూర్ రన్ 2.0 కు టీ షర్టు, మెడల్స్ ఆవిష్కరణ చేసారు. నగరంలోని ఆరోగ్య ప్రాధాన్యాన్ని కలిగించే ఈవెంట్లను ప్రోత్సహిస్తూ, అవంతిక కన్స్ట్రక్షన్స్, ఇగ్నిటే ఇన్స్టిట్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన ఉదయం 6 గంటలకు మియాపూర్ రన్ 2.0' కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. మియాపూర్ ప్రాంతంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో 5 కిలోమీటర్ల ఫన్ రన్, టైమ్డ్ రన్‌తో పాటు 10 కిలోమీటర్ల రన్‌లను నిర్వహించనున్నారు.
దీనిని పురస్కరించుకొని సాయినగర్‌లోని ఇగ్నిటే కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన రన్ టీ-షర్టు, విజేతలకు అందించబోయే మెడల్స్‌ను డీసీపీ సురేష్ కుమార్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇప్పటి పర్యావరణంలో ప్రజలు ఉద్యోగ, వ్యక్తిగత ఒత్తిడులతో తీవ్రంగా బాధపడుతున్నారన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టి సారించటం ఎంతో అవసరమని అన్నారు. పరుగు వంటి సాధారణ శారీరక వ్యాయామాల ద్వారా మానసిక ప్రశాంతత కూడా పొందవచ్చన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.
ఈ రన్‌కు తొలిసారి ప్రముఖ సంస్థ తెలంగాణ రన్నర్స్ తన సహాయ సహకారాలు అందించనుందని
ఈవెంట్‌ను స్థాయి మించిన స్థాయిలో నిర్వహించేందుకు వారి అనుభవాన్ని ఉపయోగించుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఇగ్నైట్ విద్యాసంస్థల చైర్మన్ రమేష్, అవంతిక కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీనివాస్ రెడ్డి, మరియు తెలంగాణ రన్నర్స్ తరపున జగన్మోహన్ రెడ్డి, నరేష్ లతోపాటు విద్యాసంస్థలకు చెందిన పలువురు డైరెక్టర్స్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి

### కేఎస్ పీపీ పట్టాల ప్రదానోత్సవంలో కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు సందేశం







హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీ చేసిన కౌటిల్యా విద్యార్థులంతా ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు అభిలషించారు. ప్రతిష్టాత్మక కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ)తృతీయ పట్టభద్రుల దినోత్సవాన్ని బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని కిన్నెర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ అకడమిక్ ప్రొసెషన్ తో ప్రారంభమైన ఈ వేడుక జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో శ్రీకారం చుట్టుకుంది. పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను అందుకుంటున్న విద్యార్థులను ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అభినందించారు. జాతీయంగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రజా విధాన రూపకల్పనలో వారు పోషించే కీలక పాత్రను తన స్ఫూర్తిదాయక ప్రసంగంలో ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'మీరు వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నప్పుడు, సమాజంలో అర్థవంత మైన మార్పును సృష్టించే జ్ఞానం, విలువలు, ఉద్దేశ్యాన్ని మీతో తీసుకెళ్లండి' అని ఆయన ఉద్బోధించారు. సాంప్రదాయ మార్గాలను మించి ఆలోచించమని గ్రాడ్యుయేట్లను ప్రోత్సహిస్తూ , 'ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండండి. విధాన వ్యవస్థాపకతను అన్వేషించండి. మిమ్మల్ని మీరు సవాలు చేసుకోండి. కొన్నిసార్లు మీరు ఉపరితలం పైకి ఏమి పెరుగుతుందో చూడటానికి నీటిని కదిలించాలి. త్వరగా నేర్చుకోండి, నడవండి, పరుగెత్తండి,ఎగరండి- కానీ ఎల్లప్పుడూ మీ పాదాలను స్థిరంగా ఉంచండి' అని ఉద్బోధించారు. గీతం అధ్యక్షుడు, విశాఖపట్టణం ఎంపీ ఎం.శ్రీభరత్ తన అధ్యక్షోపన్యాసంలో పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి రామ్మోహన్ నాయుడును శ్రీభరత్ సత్కరించగా, కేఎస్ పీపీ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ కన్వాల్ సభకు పరిచయం చేశారు. ఈ ఏడాది 30 మంది విద్యార్థులకు పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీలను ప్రదానం చేశారు. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బంగారు పతకాలను ఇచ్చి సత్కరించారు. మాస్టర్స్ ప్రోగ్రామ్ లో అగ్రస్థానంలో నిలిచిన ఒయిషిక్ భట్టాచార్యను గీతం అధ్యక్షుడి పేరిట ఏర్పాటు చేసిన బంగారు పతకంతో సత్కరించారు. చెరుకూరి శ్రీహర్షకు యనమండ్ర మల్లికార్జునరావు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. రోహిత్ సింగ్ గౌతమ్ ఉత్తమ క్యాప్ స్టోన్ ప్రాజెక్టుకు గాను గౌరవనీయమైన డీన్ బంగారు పతకాన్ని అందుకున్నారు. డిగ్రీ ప్రదానోత్సవాన్ని కేఎస్ పీపీ డీన్, ఐక్యరాజ్య సమితిలో భారతదేశ పూర్వ శాశ్వత ప్రతినిధి ప్రొఫెసర్ సయ్యద్ అక్బరుద్దీన్ నిర్వహించగా, ముఖ్య అతిథి డిగ్రీలు, సర్టిఫికెట్లను విద్యార్థులకు ప్రదానం చేశారు. గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, డిగ్రీ రికార్డులను అధికారికంగా గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజాకు అందజేశారు. గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు కేఎస్ పీపీ విద్యార్థి వైభవి అవస్థికి ప్రతిజ్ఞ ప్రతిని అందజేయగా, ఆమె విద్యార్థులతో బిగ్గరగా ప్రతిజ్ఞ చేయించారు. మాస్టర్స్ పట్టాను అందుకున్న విద్యార్థి షితిజ్ ఝా, 2025 తరగతి సమిష్టి ప్రయాణం, వారి ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ గ్రాడ్యుయేషన్ ప్రసంగం చేశారు. అధ్యాపకులు, యాజమాన్యాల అంకితభావం, మార్గదర్శకాలకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చివరిగా, కేఎస్ పీపీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వసుధ కట్టు వందన సమర్పణ, ఆ తరువాత జాతీయ గీతాలాపనతో ఈ పట్టాల ప్రదానోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసిం

## ఈడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దహనం

### హాజరైనా పాత బస్తీ కాంగ్రెస్ నేతలు




చార్మినార్, మేజర్ న్యూస్: నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీట్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లను ఈడీ కుట్ర పూరితంగా చేర్చిందని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఈడీ చర్యలకు వ్యతిరేకంగా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వలియుల్లా సమీర్ నేతృత్వంలో జరిగిన ధర్నా, ప్రదాని నరేంద్ర మోడీ దిష్టబొమ్మ దహనం కార్యక్రమంబలో బహదూర్‌పురా, చార్మినార్, చంద్రాయణగుట్ట %ద% యాకత్‌పురా అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, ఆ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు పులిపాటి రాజేష్ కుమార్, ముజీబ్ ఉల్లా షరీఫ్, బోయ నాగేష్, కె. రవి రాజ్ పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజాపాలన..?

**- మూసివేత దిశగా హాస్టళ్లు - ప్రజాపాలనలో సంక్షేమ హాస్టళ్లలో సంక్షోభం**
**-మెస్ బిల్లులు - అద్దె - కరెంట్ బిల్లులు చెల్లించని సర్కార్**
**-ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి**
**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సంక్షేమ హాస్టళ్లలో సంక్షోభం ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు. ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు గత 5 నెలల మెస్ బిల్లులు, 3 సంవత్సరాల హాస్టల్ భవనాల అద్దె బిల్లులు, ఒక సంవత్సరం కరెంటు బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో హాస్టళ్ల నిర్వహణ భారంగా తయారైందని 8రోజులలో చెల్లించకపోతే మూసివేస్తామని అధికారులు అంటున్నారని, వెంటనే బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య తో పాటు నీల వెంకటేష్, అంజి, పగిళ్ల సతీష్, మోదీ రాందేవ్, ఉమేష్ యాదవ్, రాజేందర్, ఆశిష్ గౌడ్ తదితరులు ప్రభుత్వం వహిస్తుందని వెంటనే స్పందించకపోతే తీవ్ర పరిణామాలు యుంటాయని హెచ్చరించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి ఈ క్రింది డిమాండ్లను తీసుకొని వెళ్లారు. కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేసి పరిస్థితి ఏర్పడింది.
దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 3 సంవత్సరాల నుండి అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్ద యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి. కొందరు హాస్టల్ యాజమానుల అద్దె చెల్లించకపోతే ఖాళీ చేయమని అడుగుతున్నారు. హాస్టళ్ళ కరెంట్ బిల్లులు గత సంవత్సరం నుండి పెండింగ్ లో యున్నవి. పరీక్ష సమయంలో హాస్టళ్ళుకు కరెంటు కట్ చేస్తే విద్యార్థులు ఎలా చదువుకుంటారు. పరీక్షలు ఎలా రాస్తారు. దీని ప్రభావం విద్యార్థుల పరీక్ష ఫలితాలపై యుంటుంది. గత మూడు సంవత్సరాల కాలేజీ ఫీజుల బకాయిలు 4వేల కోట్లు యున్నవి. విద్యార్థులు తీవ్ర ఇబ్బందలకు గురువుతున్నారు. కావున వెంటనే చెల్లించాలి. వీదేశాలలో చదువుచున్న బిసి / ఎస్సి, ఎస్టి/ మైనారిటీ విద్యార్థుల స్టై ఫండ్ బకాయిలు ఇవ్వక పోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురువతున్నారు. వారి బకాయిలు వెంటనే చెల్లిందాలి. అందుకోసం వెంటనే బీసీ కాలేజీ హాస్టళ్ళ పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని కృష్ణయ్య తెలిపారు.



## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు శాఖలు విస్తరిస్తూ.. ప్రగతి సాధిస్తోంది : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ :
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు తన శాఖలను విస్తరిస్తూ.. వినియోగదారులకు చక్కటి సేవలను అందిస్తూ ప్రగతి సాధిస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 26వ వార్డులోని కేవీఆర్ వ్యాలీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్.డి.ఎఫ్.సి మల్లంపేట్ శాఖా బ్యాంకును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు శ్రీశైలం యాదవ్, కొసరు రవి, కాలనీ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, బ్రాంచ్ మేనేజర్ చిరంజీవి, కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.